జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 27 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 271 | పేజీలు : 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### జాతీయ జెండాను ఆవిష్కరించని ఆర్సీఓ

- సిసిఏ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోలి
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు, సంఘసంస్థలు, విద్యావేత్తలు
- బాధ్యతలు మరిచిన అర్సిఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి

12

### రోబోటిక్ శునకాలు.. హృదయం గెలిచెనే

- కోల్‌కతా రిపబ్లిక్ డేలో కవాతు
- భారత సైన్యానికి విశిష్ట సేవలు
- మెట్లు, కొండలు ఎక్కడం, అడ్డంకులను దాటుకుని వెళ్లడం సహా అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేయగలవు.

12



# వ్యవసాయం వెన్నెముకగా..

## జయ జయహే తెలంగాణ గీతం

## దావోస్ ఒప్పందాలతో రాష్ట్రం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది

- పరేడ్ గ్రౌండ్స్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- జూబ్లీహిల్స్ నివాసంలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి
- వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించింది
- సర్వే ఆధారంగా కొత్త విధానాలను ప్రభుత్వం రూపొందిస్తుంది
- తెలంగాణ యువత ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు వేస్తోంది
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

2


"ప్రజా ప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తుంది. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం. వ్యవసాయం రాష్ట్ర ఆర్థికరంగానికి వెన్నెముక. 25 లక్షల మందికి పైగా రైతుల రుణాలు మాఫీ చేశాం. ప్రజాప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తోంది. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నాం."

– జిష్ణుదేవ్ వర్మ, గవర్నర్

*సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళలు, లింగమార్పిడిదారులకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, తెలంగాణ అంతర్జాతీయ పాఠశాల ఏర్పాటు మొదలైన ఆరు పరివర్తన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.*

# ప్రతిపక్ష నేతకు ప్రజలు అక్కర్లేదా?

- ఏడాదిలో ఎన్నడైనా అసెంబ్లీకొచ్చారా?
- పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వాలనే సోయి కేసీఆర్, కేటీఆర్‌కు రాలేదు
- పదవి లేకుండా సేవలో నా సోదరుడు
- మేం ఇంటిల్లిపాదీ పదవులు తీసుకోలే
- అర్ధరాత్రి నుంచే రైతు ఖాతాల్లో నగదు
- మార్చి 31 దాకా 4 పథకాల నిరంతర అమలు: సీఎం రేవంత్‌రెడ్డి
- నారాయణపేట జిల్లా చంద్రవంచలో సంక్షేమ పథకాల ప్రారంభం



ప్రజాజ్యోతి మహబూబ్‌నగర్

"అసెంబ్లీ లో ప్రజా సమస్యలను లేవనెత్తి.. వాటి పరిష్కారానికి మార్గం చూపాలి. కానీ, ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ 13 నెలలుగా ఒక్కనాడూ శాసనసభకు రాకుండా ప్రజలంటే అక్కర్లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు" అని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అధికారం లో ఉంటే చెలాయిస్తాం.. దానిని అడ్డుపెట్టుకుని కొల్లగొట్టడతామం టే ఎలా? అని అన్నారు. గ్రామం సర్పంచి ఊర్లో ఉండకపోతేనే ఒప్పుకోరని, అలాంటిది ప్రధాన ప్రతిపక్ష నేతను ఏమనాలని ప్రశ్నించారు. ఆదివారం నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాల అమలుకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన - మిగతా2లో



## రాజ్‌భవన్‌లో 'ఎట్‌హోం'

హాజరైన సీఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు

పాల్గొన్న బీజేపీ నేతలు.. దూరంగా బీఆర్ఎస్

ప్రజాజ్యోతి హైదరాబాద్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో నిర్వహించిన 'ఎట్‌హోం' కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్, కన్హా శాంతివనం వ్యవస్థాపకులు కమలేశ్ డి పటేల్ తదితరులు హాజరయ్యారు. వీరితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు - మిగతా2లో

## హైదరాబాద్‌లో హెల్త్ హబ్



- అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు
- శంషాబాద్ పరిసరాల్లో హెల్త్‌టూరిజం హబ్
- విదేశీ రోగులకు అనుగుణంగా ఏర్పాటు
- స్థలాలకోసం అధికారులు కసరత్తు

2

# ఘనంగా గణతంత్ర వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి

బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

సైనిక అమరవీరులకు మోదీ నివాళి

12





## 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం!

- ప్రయోగ వేదికపైకి జీఎస్ఎల్‌వీ 15ఎఫ్ రాకెట్!
- జీఎస్ఎల్వీ–ఎఫ్15 రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది
- ఈ రాకెట్ ద్వారా ఎన్వీఎస్–02 ఉపగ్రహాన్ని భారత్ స్పేస్‌లోకి పంపనున్నది
- ప్రయోగం సందర్భంగా కౌంట్‌డౌన్‌లో మూడురోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని ఇస్రో పేర్కొంది.

12

## కేసీఆర్ పేరు తీయకుండా ఒక్క ఉపన్యాసం అన్న ఇచ్చావా

- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు
- గజ్వేల్ రూపు రేఖలు మారినాయని.. ఎన్నిరోజులైనా గజ్వేల్ చరిత్రలో మీ పేరు నిలిచిపోతుంది
- కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక్క పనైనా జరిగిందా
- కాంగ్రెస్ వచ్చింది.. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి బంద్ అయిపోయింది



ప్రజాజ్యోతి గజ్వేల్

కేసీఆర్ పేరు తీయకుండా ఒక్క ఉపన్యాసం అన్న ఇచ్చినవా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. దావోస్ పోతే కూడా కేసీఆర్ యాది కోస్తున్నాడు నీకు అని అన్నారు. ఎంత సేపు ప్రతిపక్షాలను తిట్టుడు.. కేసీఆర్ ను తిట్టుడు తప్పా చేసిందేమి లేదంటే అది మీకు పరిపాలన చేతగాని తనానికి పరాకాష్ట అని విమర్శించారు. అప్పుడేమో దేవుళ్ల మీద ఒట్టు పెట్టి ముక్కోటి దేవుళ్లను మోసం చేసిండని.. ఈ రోజేమో గణతంత్ర దినోత్సవం సాక్షిగా అందరికీ ఇస్తానని చెప్పి మళ్ళీ కొందరికే అని అంబేద్కర్‌ను - మిగతా2లో

# వ్యవసాయం వెన్నెముకగా

సాంస్కృతిక వారసత్వంతో, ప్రజా స్వామ్య ఆచారాలతో తెలంగాణ ముందుకు వెళ్తుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, తక్షణ అవసరాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 76వ గణతంత్ర వేడుకల్లో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రసంగించిన గవర్నర్ ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలిపారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచిందన్నారు.





సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిందని, సర్వే ఆధారంగా కొత్త విధానాలను ప్రభుత్వం రూపొందిస్తుందని స్పష్టం చేశారు. ఇవాళ నాలుగు పథకాలను ప్రారంభం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ప్రజలకు అందిస్తోందన్నారు. తెలంగాణ అభివృద్ధి దిశగా అడుగులు వేసే రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం అని గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ హామీ ఇచ్చారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజా కవి అందె శ్రీ రాసిన ప్రసిద్ధ గీతం జయ జయహే తెలంగాణ జనని జయ కేతనం రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించబడిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. పరేడ్ గ్రౌండ్స్?లో జరిగిన గణతంత్ర దినోత్సవాలలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు.

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా ఉందని, ఈ ప్రభుత్వ హయాంలో గత ఏడాది వర్షాకాలంలో రికార్డు స్థాయిలో 1.59 కోట్ల టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి కలిగిన రాష్ట్రంగా ఆవిర్భవించడంలో తెలంగాణ గొప్ప ఘనతను సాధించింది అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. ఆర్థిక భారాలను తగ్గించడానికి 27 రోజుల్లోనే 2 లక్షల రూపాయల పంట రుణ మాఫీని అమలు చేసిందని స్పష్టంచేశారు. పంట రుణ మాఫీ ప్రయోజనం 25 లక్షల 35 వేల 934 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందన్నారు. రైతు భరోసాతో ఏటా ఎకరానికి రూ.12,000 పెంచిన ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి పెట్టడానికి భరోసా ఇస్తుందన్నారు.

**యువతక ఉజ్వల భవిష్యత్తుకు**

తెలంగాణ యువత ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు వేస్తోందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని స్థాపించడం ద్వారా ఆవిష్కరణలను ప్రోత్సహించడం, ప్రపంచ స్థాయి శిక్షణను అందించడం సాధ్యమవుతుందన్నారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరయ్యే వారిని ప్రోత్సహించడానికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ సంవత్సరం బీసీల సంక్షేమం కోసం రూ. 9200 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు.

ఉచిత విద్యుత్ సరఫరా

సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళలు, లింగమార్పిడిదారులకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, తెలంగాణ అంతర్జాతీయ పాఠశాల ఏర్పాటు మొదలైన ఆరు పరివర్తన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

సంక్షేమం, ఆహార భద్రత, గృహనిర్మాణం వంటి బహుళ రంగాలకు ప్రభుత్వం కృషి చేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. నిరాశ్రయులైన, అర్హత కలిగిన కుటుంబాలు ఇళ్ళు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. 2024-2025లో రూ.22,500 కోట్ల బడ్జెట్‌తో 4,50,000 ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేయాలని, రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

**మౌలిక సదుపాయాల అభివృద్ధి**

తెలంగాణ వృద్ధికి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఇప్పటికీ కీలకమైనదని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. మెట్రో రైలు నెట్‌వర్క్ విస్తరణ స్థిరమైన పట్టణ రవాణాను నిర్ధారిస్తుందన్నారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా నిలుస్తుందన్నారు. ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, ప్రాంతీయ రింగ్ రోడ్డు నిర్మాణం కనెక్టివిటీ రాష్ట్రాన్ని మరో స్థాయికి తీసుకెళతాయన్నారు.

దావోస్ శిఖరాగ్ర సమావేశంలో కుదిరిన ఒప్పందాలు లక్షా డెబ్బయి ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై కోట్ల రూపాయల విలువైన పెట్టుబడులను తీసుకువచ్చాయన్నారు. ఐటీ, పునరుత్పాదక ఇంధనం, ఔషధాలు, స్థిరమైన అభివృద్ధికి కేంద్రంగా తెలంగాణ ఖ్యాతిని పటిష్టం చేశాయన్నారు. ఈ ప్రయత్నాలు 49,500 ఉద్యోగాలను సృష్టించి తెలంగాణ పారిశ్రామిక వృద్ధిని ముందుకు తీసుకెళతాయని ఆకాంక్షించారు. వ్యాపారం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా, రాష్ట్రం పారిశ్రామిక నైపుణ్యంలో అగ్రగామిగా మారడంతో పాటు, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తూనే ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ఐటీ, ఫార్మా పరిశ్రమలలో జీసీసీఎస్ కేంద్రంగా మారిందన్నారు. తెలంగాణ భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన దార్శనికతను కూడా ప్రారంభిస్తోందన్నారు.

**క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ**

తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025ను రూపొందించిందన్నారు. ఇది రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన, నమ్మకమైన, సరసమైన విద్యుత్తును అందించడానికి ప్రయత్నిస్తూనే రాష్ట్రానికి ఇంధన భద్రతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందులో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కూడా ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. ఇది తెలంగాణను సాంకేతికత, ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. నాల్గవ నగరంలో విశాలమైన 200 ఎకరాల్లో ప్రతిష్టాత్మకమైన ఏఐ నగరాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

# ప్రతిపక్ష నేతకు ప్రజలు అక్కర్లేదా?

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ.. తన సోదరుడికి ఏపదవి ఉందంటూ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారని, కానీ.. తాము వారిలాగా ఇంటిల్లిపాదీ పదవులు తీసుకోలేదని ఎద్దేవా చేశారు. తన సోదరుడు పదవులు లేకుండా ప్రజాసేవ చేస్తుంటే కళ్లలో నిప్పులు ఎందుకు పోసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను రాష్ట్రంలో తిరుగుతున్నప్పుడు నియోజకవర్గంలో తన సోదరుడు తి రుపతిరెడ్డి అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. ఈ 13 నెలల్లో గ్రామాలకు అధికారులను, ఎమ్మెల్యేలను, చివరకు సీఎంను దగ్గర చేశామని చెప్పారు. గతంలో మాదిరిగా పని కావాలంటే ఫామ్‌హౌసకు వెళ్లే అలవాటు నుంచి ప్రజల వద్దకే అందరూ వెళ్లే లా విధానాన్ని మార్చామన్నారు. పామ్‌హౌసలలో ఉండి పాలన చేస్తామంటే ఇకపై కుదరదని హెచ్చరించారు. మేధావులుగా చెప్పుకొనే కేసీఆర్, కేటీఆర్‌లకు పదేళ్లుగా పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే కనీస జ్ఞానం లేకపోవడం విచారకరమన్నారు. భూమికి, విత్తనానికి ఎంత బలమైన బంధం ఉందో.. రైతుకు, కాంగ్రెసకు మధ్య అంతే బలమైన బంధం ఉందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 25.50 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. రైతు భరోసా పథకం కింద గతంలో ఉన్న రూ.10 వేలను రూ.12 వేలకు పెంచామని, ఆదివారం అర్ధరాత్రి నుంచే టకీ టకీమని రైతుల ఖాతాల్లో డబ్బు లు జమ అవుతాయని చెప్పారు. భూమిలేని పేదలకు కూడా మొదటి విడతగా జమ అవుతాయన్నారు. మార్చి 31 వరకు పథకాల అమలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, చివరి అర్హుడి వరకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. రేషన్ కార్డులు లేని వారందరికీ కార్డులు ఇస్తామని, బతకడానికి వలస పోయిన వారు కూడా వచ్చి కార్డులు తీసుకుంటే.. సన్నబియ్యం పంపిణీ ఇస్తామని చెప్పారు.

**కొడంగల్ అభివృద్ధిపై కక్ష ఎందుకు?**

దశాబ్దాలుగా కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని సీఎం రేవంత్ అన్నారు. తమకు ఇప్పుడు రాష్ట్రానికే ప్రాతినిధ్యం వహించే అవకాశం వచ్చినందున.. ఇక్కడ 40 వేల మందికి ఉపాధి దొ రుకుతుందనే ఉద్దేశంతో 1300 ఎకరాల భూమి సే కరించాలనుకున్నామని తెలిపారు. కానీ, భూసేకరణ కు వచ్చిన అధికారులపై దాడులు చేసి, రాళ్లతో కొట్టి, హత్య చేసేందుకు ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్ ప్రాంత ప్రజలు ఇంకా పేదరికంలోనే ఉండాలని కోరుకుంటున్నారా? అని నిలదీశారు. పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి పూర్తిచేయలేదని, నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం ఊసే ఎత్తలేదని.. అప్పుడు ఎవరు అడ్డుపడ్డారని ప్ర శ్నించారు. ఇప్పుడు తాము ఆ పథకాలను పూర్తి చేయడానికి బాధ్యత తీసుకుంటుంటే.. కాళ్లలో కట్టె లు పెడుతున్నారని ఆరోపించారు. అందరి గొంతు, మాట, బాట ఒక్కటే అయితే ఎవరు అడ్డుపడినా.. తొక్కుకుంటూ వెళ్లి.. అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. దావోసలో నాలుగు రోజులు పర్యటిం చి.. అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చానని ఆయన చెప్పారు.

**అమరవీరులకు సీఎం నివాళి**

అల్వాల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా (టాసా) ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని ఆర్మీ పరేడ్ గ్రౌండ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమరవీరుల స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అక్కడ ఉండే రికార్డులో తన సందేశాన్ని రాశారు. ఈ సందర్భంగా త్రివిధ దళాలకు చెందిన అధికారులు అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, మాజీ సైనికులు, త్రివిధ దళాల ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

# రాజ్‌భవన్‌లో 'ఎట్‌హోం'

-మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. గవర్నర్ ఇచ్చిన తేనీటి విందుకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉన్నది. ముఖ్యమంత్రి రేవంత్ రాజ్‌భవన్‌కు చేరుకున్న కొద్దిసేపటికే గవర్నర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇటీవల ప్రకటించిన గవర్నర్ ప్రతిభ పురస్కారాలను ప్రదానం చేశారు. 4 సంక్షేమ పథకాల అమలు నేపథ్యంలో ఆయా జిల్లాలకు వెళ్లడంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ తదితరులు ఎట్‌హోంకు రాలేకపోయారు. కార్యక్రమానికి హాజరైన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సరదాగా మాట్లాడారు. అనంతరం.. ఎట్ హోం కార్యక్రమానికి బీఆర్ఎస్ హాజరు కాలేదని మంత్రి పొన్నంతో విలేకరులు చెప్పగా.. ఆయన స్పందిస్తూ రాజ్యాంగంపై బీఆర్ఎసకు గౌరవం లేదని విమర్శించారు. ఎట్‌హోంలో నటి సంయుక్తమీనన్



పాల్గొనగా.. పలువురు నేతలు ఆమెతో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

గవర్నర్.. సీఎం భేటీ..

తేనీటి విందు ముగిసిన తరువాత గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ భేటీ అయ్యారు. దాదాపు అరగంటపాటు పలు అంశాలపై ముచ్చటించారు. దావోస్ ఆర్థిక సదస్సులో తెలంగాణకు వచ్చిన రూ.1,78,950 కోట్ల పెట్టుబడుల గురించి గవర్నర్‌కు సీఎం వివరించినట్టు సమాచారం. 4 పథకాలతోపాటు స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్‌పై చర్చించారు. ఎస్సీ వర్గీకరణ అంశం కూడా వారి మధ్య ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. మంత్రివర్గ విస్తరణపైనా మాట్లాడుకున్నట్టు సమాచారం.

ప్రతిభా పురస్కారాలు అందుకున్న వారు

జీవిత సాఫల్య పురస్కారం

డాక్టర్ జి.చంద్రశేఖర్‌రెడ్డి ఐఎఫ్ఎస్( పర్యావరణ పరిరక్షణ)

వ్యక్తిగత విభాగం

దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, జీవన్‌జీ దీప్తి, పీబీ కృష్ణ భారతి, పాండు రంగారావు

సంస్థాగత విభాగం

## కేసీఆర్ పేరు తీయకుండా ఒక్క ఉపన్యాసం అన్న ఇచ్చావా..



-మొదటిపేజీ తరువాయి

కూడా మోసం చేశాడని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. ఆదివారం జరిగిన గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం అభినందన సభలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గజ్వేల్ చరిత్రలో చరిత్రలో ఈ ఐదేళ్లు స్వర్ణయుగం అనే చెప్పాలని అన్నారు. నా భూతో న భవిష్యత్ ఇంత గొప్ప అవకాశం ఏ సర్పంచ్‌కు, వార్డు మెంబర్లకు, ఏ కౌన్సిలర్‌కు.. ఎవరికీ దొరకని అదృష్టం మీకు దొరికిందని గజ్వేల్ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ ఐదేళ్లలో గజ్వేల్ దశ దిశ మారిందని హరీశ్‌రావు అన్నారు. గజ్వేల్ రూపు రేఖలు మారినాయని.. ఎన్నిరోజులైనా గజ్వేల్ చరిత్రలో మీ పేరు నిలిచిపోతుందని చెప్పారు. ఈ ఐదేళ్లలో సాగునీరే కాదు తాగు నీరు కూడా వచ్చిందని.. గజ్వేల్‌కు రింగ్ రోడ్డు, హైదరాబాద్ తర్వాత ఆరు లైన్ల రింగ్ రోడ్డు రావడం చిన్న విషయం కాదని తెలిపారు. ఒకనాడు ఇడుపు కాగితాలను వేదికైన పాండవుల చెరువు.. ఈ రోజు పిల్లా పాపలతో కలకళలాడుతుందని హరీశ్‌రావు తెలిపారు. ఒక అద్భుతమైన టూరిజం కేంద్రంగా అభివృద్ధి చెందిందని అన్నారు. గజ్వేల్‌కు జిల్లా ఆసుపత్రి వచ్చింది.. రైలు వచ్చింది.. విద్య.. వైద్యం.. మౌళిక సదుపాయాలకు అన్నిటికీ కేంద్రంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ రకంగా గజ్వేల్ దశ దిశ మార్చిన కేసీఆర్ నాయకత్వంలో కౌన్సిలర్లుగా పనిచేయడం ఇది మీ అందరి అదృష్టమని వ్యాఖ్యానించారు. ఎంత పని చేసినా ఇంకా కొంత పని మిగిలే ఉంటుందని.. ప్రజలకు కొరత ఉంటుందని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక్క పనైనా జరిగిందా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ వచ్చింది.. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి బంద్ అయిపోయిందని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. మొదలు ప్రజాపాలన దరఖాస్తు అన్నరని.. మొన్ననేమో కులగణన పేరు మీద సర్వే అని దరఖాస్తులు పెట్టించిండని.. ఇప్పుడేమో గ్రామసభల పేరు మీద మల్ల దరఖాస్తులు అంటుండు.. అప్లై.. అప్లై.. నో రిప్లై.. అన్నట్లు అయిపోయిందని ఎద్దేవా చేశారు. ఇయ్యాల రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుండని హరీశ్‌రావు మండిపడ్డారు. ఆనాడు ఏ దరఖాస్తు లేకుండా కేసీఆర్ సంక్షేమ పథకాలు ఇయ్యలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ 11 విడతల్లో 73 వేల కోట్ల రూపాయలు రైతు బంధు ఇచ్చిండని తెలిపారు. 13 లక్షల మందికి లక్ష రూపాయల చొప్పున తిప్పలు పడకుండ కళ్యాణ లక్ష్మి ఇచ్చినామని.. ఏ దరఖాస్తు లేకుండా 57 ఏళ్లకే ఆసరా పెన్షన్ ఇచ్చారని చెప్పారు. ఏ పథకాన్ని అయినా దరఖాస్తు లేకుండా కేసీఆర్ అందరికీ అందించారని పేర్కొన్నారు. దరఖాస్తుల పేరు మీద పెదల ఉసురు తీసుకుంటున్నవు తప్పా.. చేసిందేం లేదని మండిపడ్డారు.

## హైదరాబాద్‌లో హెల్త్ హబ్



నగరంలో వైద్యం కోసం ఇతర దేశాల నుంచి వచ్చే సంఖ్యా ఏటా పెరుగుతోంది. కారణం అత్యాధునిక వైద్య సదుపాయాలు తక్కువ ఖర్చుతో అవుతుండడమే.

హైదరాబాద్?లో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇతర దేశాలతో పోల్చితే ఇక్కడ చికిత్సలు తక్కువ ఖర్చుతో అవుతాయి. దీంతో ఇక్కడ వైద్యం చేయించుకునేందుకు విదేశీయుల భారీగా వస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో హెల్త్? టూరిజం హబ్? ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. అంతర్జాతీయ వైద్య ప్రమాణాలు పర్యాటక ప్రాంతాల విశిష్టతలు ఒకే చోట ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఫోర్త్? సిటీ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో వైద్యం, పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అడుగులు వేస్తోంది

రంగారెడ్డి జిల్లా రెవెన్యూ పరిధిలో ఐటీ, పరిశ్రమలతో పాటు వైద్యారోగ్యశాఖల అధికారులు హెల్త్?టూరిజం హబ్?ను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి 20 కిలోమీటర్ల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల వివరాలను సేకరిస్తున్నారు.

ఒకేచోట 200 నుంచి 1000 ఎకరాల భూములుంటే బాగుంటుందన్న ఆలోచనతో అధికారులు ఎక్కువ స్థలాలున్న ప్రాంతాలపై దృష్టి సారిస్తున్నారు.

విశాలమైన రహదారులు, మౌలిక సదుపాయాలు సులభంగా కల్పించడం, రవాణా సౌకర్యాలు, 24 సాఫీగా రాకపోకలు కొనసాగించేందుకు అనువుగా హెల్త్?టూరిజం హబ్?ను ఏర్పాటు చేయనున్నారు.

అధికారులు రూపొందించిన నివేదికలను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించాక హెల్త్?టూరిజం హబ్? విధివిధానాలు ఖరారయ్యే అవకాశముంది.

**పర్యాటక ఆకర్షణలు :**

ఇప్పటికే కొత్వాల్?గూడలో ఎకో పార్కు ప్రారంభానికి సిద్ధంగా ఉండగా శంషాబాద్-తుక్కుగూడ-పెద్ద అంబర్?పేట-ఓఆర్ఆర్ మార్గానికి సమాంతరంగా అటవీశాఖ మూడు పార్కులను అభివృద్ధి చేసింది. వీటికి అదనంగా ఉదయం నుంచి రాత్రి వరకూ కార్యకలాపాలు కొనసాగించే ఫన్‌జోన్, రెస్టారెంట్లను ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

శంషాబాద్ విమానాశ్రయ పరిసరాల్లో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో కలిసి ఉద్యానాలు, గేమింగ్ జోన్ల ఏర్పాటుకు అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలన్న యోచనలో ఉన్నారు.

ఆసుపత్రులు, పర్యాటక ప్రాంతాలు పక్కపక్కనే ఉంటే విదేశీ రోగులు, వారితో వచ్చే కుటుంబ సభ్యులతోపాటు శివారు ప్రాంతాల్లో ఉంటున్నవారికి ఆహ్లాదకరంగా ఉంటుందని యోచిస్తున్నారు.

ప్రధానంగా వారికోసమే : హెల్త్‌టూరిజం హబ్‌లో ఆసుపత్రులు నిర్మించేందుకు ఆసక్తి ప్రదర్శించే ప్రైవేటు, కార్పొరేటు ఆసుపత్రులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వనుంది. వీటిని ప్రధానంగా విదేశాల నుంచి వచ్చే రోగుల కోసం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తెలిపింది. హైదరాబాద్‌లోని ప్రముఖ కార్పొరేటు ఆసుపత్రుల్లో ఇప్పటికే ఆఫ్రికా, మధ్యప్రాచ్యదేశాల నుంచి రోగులు వస్తున్నారు. అందుకు ఈ దేశాలతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల నుంచి హెల్త్‌టూరిజం పేరుతో వచ్చే రోగులకు ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. వీటికి అదనంగా ఎయిమ్స్ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణాన్ని కూడా చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అర్బన్ జనవరి 26 ( ప్రజాజ్యోతి ) :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఎన్ టి ఆర్ పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశు వైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ...**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నె తెచ్చారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమ రయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జెం డాను ఆవిష్కరించి చిన్నారులకు నోటుబుక్స్, పెన్ను లను బహు కరించారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఎస్పీ జానకి షర్మిళ అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్ మహంతి, రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి, ఇతర అధికారులు, ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, , పాల్గొన్నారు.

# ఉత్తమ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ గా అవార్డు అందజేత.




**నిర్మల్ అర్బన్ జనవరి 26 ( ప్రజాజ్యోతి ) :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో అంకితభావంతో సేవలను అందించినందుకు గుర్తింపుగా ఆదివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా ఉత్తమ ప్రాజెక్టు మేనేజర్ అండ్ సదరం విభాగానికి చెందిన బట్టు శోభరాణి కు అవార్డు ప్రధానం చేశారు. ఈ విధంగానే భవిష్యత్తులో మరింత కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు. ఇందులో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# మంద కృష్ణ మాదిగ పాలాభిషేకం



**నార్నూర్ జనవరి 26(ప్రజా జ్యోతి ):** ఏమ్మార్పీయస్ వ్యవస్థాపకులు, దళిత జాతి ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించిన సందర్భంగా ఆయన చిత్రపటానికి దళిత నాయకులు పాలభిషేకం చేశారు. సమాజంలోని గుండె జబ్బు పిల్లల ఉద్యమం, రాజ్యాంగ పరిరక్షణ లాంటి అనేక ప్రజా అనేక సమస్యలపై చేసిన ఉద్యమలను గుర్తించి ప్రజా వ్యవహారాల విషయంలో పద్మశ్రీ పురస్కారాన్ని అందించడం హర్షణీయం అని దళిత రత్న అవార్డు గ్రహీత ఏమ్మార్పీయస్ సీనియర్ నాయకులు నర్సింగ్ మోరే అన్నారు. కార్యక్రమంలో ఏమ్మార్పీయస్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ కాంబ్లె, అన్నా భావు సాఠె అధ్యక్షుడు కోర్రల మహేందర్, ఏమ్మార్పీయస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి నవీన్, దిగంబర్ గాయక్వాడ్, జీవాలే భానుదాస్, దేవిదాస్ మైలారం,రాజు బర్కుంబే,శనిగారపు నారాయణ,నిరంజన్,బాలాజీ మైలారం, సాయి పాతవలె, సతీష్, గుణాజీ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మండల్ తాసిల్దార్

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 26 జనవరి :** బజార్హత్నూర్, భారత గణతంత్ర దినోత్సవాన్ని మండల కేంద్రంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా మండల్ తాసిల్దార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా మండలంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు, పుర ప్రముఖులు కలిసి ఎంపీడీవో ఆఫీస్ లో, పశు వైద్య శాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, పలు పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు వ్యవసాయ, ఉద్యానవన, గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశువైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల వారికి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నె తెచ్చారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను మండల్ తాసిల్దార్ తో పాటు ఇతర అతిథులు, ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, గ్రామప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు , పాల్గొన్నారు.

# రాథోడ్ బన్నీ కుటుంబాని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్




**నార్నూర్ జనవరి 26(ప్రజా జ్యోతి ):** నార్నూర్ మండలంలో బీంపుర్ గ్రామానికి చెందిన రాథోడ్ బన్ని విద్యార్థి బీంపూర్ ZPSS స్కూల్ ఖోఖో అడుతు ఇటీవల అకస్మాత్తుగా మృతి చందగా బన్నీ కుటుంబాని పరామర్శించి జిల్లా కలెక్టర్ ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ ఫోన్ ద్వారా మాట్లాడి ఆ కుటుంబంలో ఒక ౘరికి ప్రభుత్వం ద్వారా ఉద్యోగం కల్పించి ఆదుకొవాలన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేలా చేపడతానని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబాన్ని ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు PACS చైర్మన్ సురేష్ ఆడే, మాజీ వైసీపీ చంద్రశేఖర్, మాజీ MPTC రాథోడ్ రమేష్, మాజీ సర్పంచ్ రాథోడ్ విష్ణు,మరియు బీఆర్ఏస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..




**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 26 జనవరి:** బజార్ హత్నూర్ మండలంలోని పలు గ్రామాలలో, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో,పలు అంగన్వాడి సెంటర్లలో దిగ్నూర్ , బోస్రా, రాంపూర్, దేగామా, జాతర్ల, మొర్కండి, బుతాయి, గోకొండ, బలంపూర్,కొత్తపల్లి, గిర్నూర్, పిప్పిరి, ఆయా గ్రామాలలొ 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో , గ్రామ సభ్యులు గ్రామస్తులు, పిల్లలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా76వ గణతంత్ర దినోత్సవం




**కొమురం భీం జిల్లా ప్రతినిధి జనవరి 26 ప్రజా జ్యోతి:** కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం కిరిడీ గ్రామంలో గల ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో గ్రామపంచాయతీ అంగన్వాడి సెంటర్లలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాణం కోసం కృషి చేసిన మహనీయులకు నివాళులర్పించి జాతీయ త్రివర్ణ పతాక ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా రాజ్యాంగ హక్కులను రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని భారత రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోని రాజ్యాంగ రక్షణకు ఎల్లప్పుడూ కృషి చేయాలని తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బైరగోని సతీష్ గౌడ్ కోరారు కార్యక్రమంలో గ్రామస్తులు ఆశ వర్కర్ అంగన్వాడి టీచర్లు ఉష లింబున గ్రామ ప్రజలు సీనియర్ పాత్రికేయులు జాడి వెంకటేష్ మరియు బైరగోని రమ్యశ్రీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ సునిత...

**బెజ్జూరు జనవరి26(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం రోజున సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఆదివారం రోజున బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారిని సునీత హాజరై మొదటి బహుమతి తరుణ్, రెండవ బహుమతి అక్షయ. మూడవ బహుమతి ప్రవళిక మరియు శ్రీకాంత్ లకు అందజేశారు. అనంతరం ఎంఈఓ సునీత మాట్లాడుతూ మంచి అంశాన్ని తీసుకొని వ్యాసరచన పోటీలు నిర్వహించిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి, అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో మంచి మేధస్సును పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. సమాచార హక్కు రక్షణ చట్టం మీడియా కన్వీనర్ రాజలింగం మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు, ప్రజలకు చట్టాల పైన అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను సొసైటీ తరఫున అభినందించారు. దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమన్నారు. విద్యార్థులు వారికి ఆసక్తి ఉన్న రంగాలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు చట్టాల పైన రాజ్యాంగం పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సమాచార హక్కు రక్షణ చట్టం మండల ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు హరీష్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో చింతగూడ వాసి మృతి



**జన్నారం జనవరి 26( ప్రజా జ్యోతి న్యూస్):** జన్నారం మండలంలో రోడ్డుప్రమాదం జరిగింది. చింతగూడ గ్రామానికి చెందిన పూదరి నగేష్ (40) శనివారం రాత్రి ద్విచక్ర వాహనం పైనుంచి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పూదరి నగేష్ చింతగూడెం నుంచి జన్నారం వైపు వస్తుండగా వాహనం అదుపు తప్పగ ఈ ప్రమాదం

# ప్రగతి స్టేడియంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**నస్పూర్, జనవరి 26 (ప్రజాజ్యోతి):** శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి ఆధ్వర్యంలో ప్రగతి స్టేడియంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ ఎల్ వి సూర్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, సింగరేణి ఉన్నత పాఠశాల, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జనరల్ మేనేజర్ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ జి. వెంకటేశ్వర్ రెడ్డి దిశా నిర్దేశంలో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతలో సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తుందని, అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడంలో ముందు ఉంటుందని తెలియజేశారు. 2024-25 సంవత్సరానికి ఉత్తమ ఉద్యోగులు గా అధికారులు గుర్తించిన వారిని, విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు, సింగరేణి పాఠశాల, సింగరేణి పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్దిని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి స్టేడియంలో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ లో గెలుపొందిన వారికి, సా%శీ%స్కృతిక పోటీలలో గెలుపొందిన వారికి, కోల్ ఇండియా స్థాయిలో కల్చరల్ విభాగంలో సిల్వర్ మెడల్ గెలుపొందిన జంపయ్య కి జనరల్ మేనేజర్ బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, సేవా అధ్యక్షురాలు మాలతీ, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె. వెంకటేశ్వర రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ఏరియా ఇంజనీర్ బి. చంద్రశేఖర్ రెడ్డి, ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ టి. శ్రీనివాస్, ఆర్కె 7 గ్రూప్ ఏజెంట్ కుర్మా రాజేందర్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవి రెడ్డి, ఆర్కె 5 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, ఎస్ఆర్పీ 1 %డ% 3 గ్రూప్ ఏజెంట్ వెంకటేశ్వర్లు, డీజీఎం (ప) పి. అరవింద రావు, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, డీవై సీఎంఓ డాక్టర్ పి. రమేష్ బాబు, సీహెచ్పీ ఇంచార్జ్ చంద్ర లింగ, సెక్యూరిటీ ఆఫీసర్ జక్కా రెడ్డి, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, వివిధ విభాగాల అధికారులు, అన్ని గనుల మేనేజర్లు, సంక్షేమ అధికారులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు!!



**(ప్రజా జ్యోతి) జనవరి/26/2025/:** ప్రాథమిక పాఠశాల ముదుమాల యందు నిర్వహించిన గణతంత్ర్య వేడుకలు ఉదయం 6.45నిమిషాల ప్రభాత్ భేరి గ్రామ పురవీధుల గుండా జాతీయ నాయకుల వేశాధారణలో, వారి నామస్మరణలతో ఆద్యాంతం ఆకట్టుకుంది. తదనంతరం గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.. ఆ తర్వాత విద్యార్థుల ఉపన్యాసాలు, పాటలు,నృత్యాలు,అథితుల ఉపన్యాసాలు,ఉపాధ్యాయుల ఉపన్యాసాలు,హెడ్మాస్టారు సందేహం ఇచ్చారు.అదేవిధంగా BTM Seva Foundation ఆధ్వర్యంలో దాదాపు 10వేల రూపాయలతో చదువులో మరియు మ్యూజికల్ చైర్,రన్నింగ్, బాస్కేట్ బాల్,ఖో ఖో,కబడ్డీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు..ఈ కార్యక్రమంలో PRTUTS నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బి తాయమ్మ వెంకటేష్, ఉప సర్పంచ్ హనీఫ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, దండు రాఘవేంద్ర, వాకిటి భీమశంకర్,సత్యం,గడువు వెంకటేష్, తమ్మప్ప, బిటియం ఫౌండేషన్బి అధినేత బి తిమ్మయ్య% టీం,అంగన్వాడీ సిబ్బంది అన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



**అడ్డాకుల, జనవరి 26 (ప్రజా జ్యోతి)** గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం అడ్డాకుల మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, గ్రామపంచాయతీలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాల, విద్యుత్ సబ్స్టేషన్, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## పదవి కాలం ముగిసిన నాయకులకు సన్మానం



**అడ్డాకుల, 26 (ప్రజా జ్యోతి)** భూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా ఆదివారం భూత్పూర్ మండల కేంద్రంలోని కే.ఎం.ఆర్ గార్డెన్ లో పదవి కాలం ముగిసిన నాయకులను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గెలిపించాలని కోరారు. ఇప్పటినుండి ప్రతి కార్యకర్త గ్రామాలలో సమావేశాలు నిర్వహించి పార్టీ ప్రచారాలను ముమ్మరం చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్



**(ప్రజా జ్యోతి) జనవరి/26/2025/ :** కృష్ణ మండల పరిధిలోని అలంపల్లి గ్రామంలోప్రజాపాలన రాష్ట్ర ప్రభుత్వ ప్రతిస్టాత్మక పథకముల ప్రారంభోత్సవ సభ అలంపల్లిలో నిర్వయించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాలుగు పథకాల లబ్దిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ ఖలీల్ మరియు MPDO. జానాయ, MPO. విజయలక్ష్మి , మండల్ AO సుదర్శనగౌడ్, MRI అమర్నాథ్ , పంచాయితీ కార్యదర్శి భగత్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు రాజప్పగౌడ పలే సురేష్, మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు మరియు ఇతర పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా 76వ,భారత గణతంత్ర దినోత్సవ సంబరాలు







## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల జనవరి26(ప్రజాజ్యోతి ప్రతినిధి):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలు కొనసాగాయి.ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది.ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పుర ప్రముఖులను,అధికార,అనధికారులను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద గొప్ప ప్రజా స్వామ్య దేశంగా రూపుదిద్దుకునేందుకు భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ గారి నేతృత్వంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చి,భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించిందని అన్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ,స్వతంత్ర సమరయోధులు, అమరవీరులు,రాజ్యాంగ నిర్మాతల కృషిని స్మరించి వారికి జోహార్లు అర్పించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన పథకం(అభయ హస్తం)ద్వారా పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు.ఈ పథకం ద్వారా పేదరిక రేఖకు దిగువన ఉన్న వారు అన్ని పథకాల ప్రయోజనాలను పొందుతున్నారని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ,సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆడపడుచులు,ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడింది.జోగుళాంబ గద్వాల జిల్లాలో 1కోటి 71లక్షల19వేల 995 మంది మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని,54కోట్ల 79లక్షల 98వేల రూపాయలు లబ్ధి పొందారని తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు వైద్య పరిమితి ?5 లక్షల నుంచి ?10 లక్షలుగా పెంచడం జరిగిందన్నారు.జోగుళాంబ గద్వాల జిల్లాలో ఈ పథకం ద్వారా 6,964 మందికి వైద్య సేవలు అందించడంతో పాటు,17కోట్ల 12 లక్షల రూపాయలు వ్యయము చేయడము జరిగిందని అన్నారు. "రైతు పంట ఋణమాఫీ" పథకాన్ని 18.07.2024న ప్రారంభించి, జోగుళాంబ గద్వాల జిల్లాలో 58 ,113 మంది రైతుల కోసం ?513 కోట్లు ఋణమాఫీ చేసిందని తెలిపారు.ఈ క్రమంలో 26 జనవరి 2025 నుంచి "రైతు భరోసా"పథకాన్ని అమలు చేయనుంది.ఈ పథకం కింద పంట పెట్టుబడి సహాయం సంవత్సరానికి ఎకరాకు ?12,000 పెంచడం జరింగిందన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 10,393 మంది భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలు "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా"పథకానికి ఎంపిక చేయబడిందన్నారు.2024-25 వానాకాలం సీజన్లో 71 కొనుగోలు కేంద్రాల ద్వారా 8,822 మంది రైతుల నుంచి 65,177 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి,7,913 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 138కోట్ల 92లక్షల 40వేల రూపాయలను వారి జమ చేశామని,క్వింటాల్‌కు ?500 అదనపు బోనస్ కింద 6కోట్ల 11లక్షల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం13,069 కుటుంబాలను సర్వే చేయగా,పేదవర్గాల సొంతింటి కల నెరవేర్చేందుకు "ఇందిరమ్మ ఇండ్లు" కార్యక్రమం ప్రారంభించాం.భద్రాద్రిలో శ్రీరాముని సన్నిధిలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 1,44,749 ఇళ్ల కోసం సర్వే పూర్తయిందని అన్నారు.అల్పాదాయ వర్గాల కోసం 2024 మార్చిలో ప్రారంభించిన గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ ఉచితంగా అందిస్తూ, జోగుళాంబ గద్వాల జిల్లాలో 6,17,059 కుటుంబాలకు 15కోట్ల 96 లక్షల 81వేల రూపాయలు సబ్సిడీ అందజేసామన్నారు.మహాలక్ష్మీ పథకం" కింద ?500కే వంట గ్యాస్ అందించేందుకు 2024 ఫిబ్రవరి 27న ప్రారంభించి,జిల్లాలో 94,536 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం 5కోట్ల 69లక్షల 97వేల రూపాయలు సబ్సిడీ అందజేయడం జరిగింది.2024 నవంబర్1నుంచి మెస్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం,కాస్మోటిక్ ఛార్జీలను అందిస్తోందని తెలిపారు.ప్రతి సోమవారం ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి,ప్రజల అర్జీలకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద జిల్లాలో 460 పాఠశాలలకు మౌలిక వసతుల అభివృద్ధి కోసం 9కోట్ల 16లక్షల రూపాయల నిధులు కేటాయించిందని అన్నారు.330 పాఠశాలలో పనులు చేపట్టగా,ఇప్పటివరకు 241 పాఠశాలలో 5కోట్ల 54లక్షల 20వేల రూపాయలతో పనులు పూర్తి అయినవి,మిగిలిన పాఠశాలల్లో పనులు ప్రగతిలో ఉన్నాయని అన్నారు.జిల్లాలో 450 పాఠశాలల పారిశుద్ధ్య నిర్వహణకై 96లక్షల 33వేల రూపాయలను మంజూరు చేయడము జరిగిందన్నారు. సమగ్ర భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం"ను అమలు చేసిందని,ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుని,దీర్ఘకాలిక భూ సమస్యలకు పరిష్కారం చూపుతోందని అన్నారు.ఈ చట్టం ద్వారా వ్యవసాయ భూముల క్రయ,విక్రయ ప్రక్రియను సులభతరం చేస్తున్నామన్నారు.జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ,పోలీసు శాఖ ప్రజల మధ్య నమ్మకాన్ని పెంచి,క్రైమ్ నివారణకు కృషి చేస్తోంది.పోలీసుల సమర్థవంతమైన చర్యల వల్ల గ్రేవ్ కేసులు,హత్యలు,మహిళలపై జరుగుతున్న నేరాలు తగ్గాయన్నారు.తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా,రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాసంక్షేమం ప్రతిపాదితంగా కొనసాగుతోందని అన్నారు.ప్రజల ఆలోచనలు,సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని ,యువతకు ఉపాధి,ఉద్యోగాల కల్పన,నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ఆహుతులను అలరింపజేశారు.ఎద నిండా దేశభక్తి భావాన్ని నింపుకొని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు.జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.జిల్లా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 25.45 కోట్ల రూపాయల బ్యాంకు రుణాల చెక్కును అందజేశారు.తదనంతరం డీఆర్‌డీఏ,వ్యవసాయం, ఆరోగ్యం, ఐసిడీఎస్,హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్,విద్యా తదితర వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు.



# అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**(ప్రజా జ్యోతి) జనవరి/ 26/2025/:** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక %వీరాా% మురహరిదొడ్డి పాఠశాలలో వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఈరన్న , మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మనదని దానికోసం పాటుపడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడడం జరిగింది. విద్యార్థులకు రాజ్యాంగ విలువలు,హక్కుల గురించి తెలియజేస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు. అదేవిధంగా పాఠశాలకు ఉపయోగపడే మైక్ సెట్ ను శ్రీ కల్వాల్ శ్రీనివాసులు, ఇవ్వడం జరిగింది. ఇట్టి గణతంత్ర దినోత్సవ వేడుకలో గ్రామ మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి పార్వతమ్మ పాఠశాల మాజీ చైర్మన్లు శ్రీ ప్రతాప్, శ్రీ రంగప్ప గారు శ్రీ కల్వాల్ శ్రీను, వార్డ్ మెంబర్లు దేవప్ప , బి ఎల్ ఓ సభ్యులు శ్రీ బాబు గారు గ్రామ యువకులు మహేందర్ , హనుమంతు , అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలుఉపాధ్యాయులు యం.ఆర్. అజయ్ , కుమారి. ఆకాంక్ష ,విద్యావాలంటీర్ శ్రీమతి. లక్ష్మీ , ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు



**కృష్ణ, (ప్రజా జ్యోతి ):**కృష్ణ మండలం మురహరిదొడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పంచాయతీ కార్యదర్శి రాజు అద్వరంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను కార్యదర్శి రాజు ఆవిష్కరించారు.ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రాకేష్, చైర్మన్ కాల్వల శీను, టిఆర్ఎస్ నాయకుడు, దేవప్ప, ఆశ వర్కర్ నందిని, ప్రతాప్, D.బాబు A,జనార్ధన్ హనుమంతు, సిద్దు రాములు, పూజారి ఆంజనేయులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన అర్హుల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం

**-ఈ పథకాలు పేద ప్రజలక లేక అందరిక**

**-ఈ పథకాలు పత్రాలకే పరిమితమా లేక అమలవుతాయా**

**-ప్రజల్లో అనుమానంగా ఉంది**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 26:** అలంపూర్ నియోజకవర్గ ఇటిక్యాల మండలం గోపాలదిన్నె గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి నాలుగు పథకాలను ప్రజా పాలనలో పథకాల కొరకు అప్లికేషన్ చేసుకున్న అర్హులైన వారికి ఆదివారం రోజున

1,ఇందిరమ్మ ఇల్లు,66 2,ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా 23

3,కొత్త రేషన్ కార్డులు 15

4,రైతు భరోసా,10 గోపాల్ దీన్నే గ్రామంలో పథకాలను అర్హులైన వారికి పంచడం జరిగింది.

అయితే ప్రజల్లో ఒక ప్రశ్నగా మిగిలింది.ఈ పథకాలు పేద ప్రజలక లేక అందరిక పేద ప్రజలకైతే పేదవారికి ఇవ్వాలి కదా అర్హులైన వారికి ఇవ్వకుండగా అనర్హులకు పొలాలు ఉన్నవాళ్ళకి ఇండ్లు ఉన్నవాళ్లకి ఈ పట్టాలి ఇవ్వడం జరిగింది.పేదవాడు పేదవాడిగానే బతకాలా ఉన్నవాడు ఉన్నవాడు గానే బతకాలన ఇంతకుముందున్న ప్రభుత్వంలో కానీ ఇప్పుడున్న ప్రభుత్వంలో అయినా ఏమీ తేడా లేదు ఎందుకంటే ఏప్రభుత్వం వచ్చిన






ఒరిగింది ఏమి లేదని ప్రజలు మాట్లాడుతున్నారు. కాబట్టి అధికారులు అయినటువంటి వారు గ్రామాలలో ఎవరు ఈ పథకాలకు అర్హులు ఎవరు ఈపథకాలకు అనర్హులు ఎవరు అనేది క్షుణ్ణంగా తెలుసుకొని ప్రజలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.ఇందిరమ్మ ఇల్లు 66 ఇండ్ల పట్టాలిచ్చారు కదా 66 ఇండ్లు మాగ్రామానికి వస్తాయా లేదా పత్రాలకే పరిమితమైతాదా అని ప్రజల్లోఅనుమానంగామిగిలింది.ఇటి విషయంపై కలెక్టర్ అధికారుల ద్వారా క్షుణ్ణంగా పరీక్షించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏడిఏ స్పెషల్ ఆఫీసర్ సంగీత, ఇటిక్యాల ఎమ్మార్వో నరేంద్ర,ఎంపీడీవో మొహముద్దిన్,ఏపీఓ శివ జ్యోతి,ఏఈఓ లు కవిత రాణి,జన్నూర్ మీ,సెక్రటరీ వెంకట్ నారాయణ,సెక్రటరీ రాజశేఖర్,పెద్దదిన్నె సెక్రటరీ రామకృష్ణ ,ఇతర శాఖ వారు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## "వివేకానంద యూత్"..ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





-జెండా ఆవిష్కరణ చేసి పండ్లు పంపిణీ చేసిన వేల్పుల అఖిల్ యాదవ్

**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు యూత్ అధ్యక్షుడు వేల్పుల అఖిల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం జెండా ఆవిష్కరణ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు రాంరెడ్డి,మల్లయ్య,దబ్బేట సారంగపాణి,బిసి సంఘం అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్,యూత్ ప్రధానకార్యదర్శి ఉడుత అనిల్ యాదవ్,సభ్యులు ఇటికాల అనిల్,వర్కల ప్రదీప్,వేల్పుల రాంప్రసాద్,రవితేజ,వేల్పుల ప్రసాద్,కోల్కనూరి నాగరాజు,చిన్నపాక విశ్వనాథ్,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**రాయపర్తి జనవరి ,26 (ప్రజా జ్యోతి ) :** మండలంలోని పెరుక వీడు ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జానపద, దేశభక్తి పాటలకు నృత్యాలు చేసి చూపరులను ఆకట్టుకున్నారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమోద్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి రమేష్, ఎన్ నరేందర్, పి సమ్మయ్య, ఎం జగన్, మదన కాళేశ్వరరావు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు, పాల్గొన్నారు...

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భీమదేవరపల్లి జనవరి 26 ప్రజా జ్యోతి...** గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ సునీత రాణి, ఎస్సైలు సాయిబాబు, వంగర ఎస్సై దివ్య, ఏపీఎం దేవానంద్, సిడిపిఓ స్వరూప, ముల్కనూర్ సహకార గ్రామీణ సొసైటీలో అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, జనరల్ మేనేజర్ మార్పాటి రామ్ రెడ్డి, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు, అర్చకులు, సిబ్బంది, ముల్కనూర్ ఉన్నత పాఠశాలలో పోలేని రవి ప్రకాష్, జాతీయ జెండా ఎగురవేశారు. ములుకనూర్, ముత్తారం, కొత్తకొండ, చంటయ్యపల్లి, ముస్తఫాపూర్, వంగర, గట్లనర్సింగపూర్, గాంధీనగర్, రాంనగర్, కొత్తపల్లి, బొల్లోనిపల్లి, రత్నగిరి, వీర్లగడ్డ తండా, విశ్వనాథ కాలనీ, కొప్పుర్, మణిక్యాపూర్, గొల్లపల్లి తదితర గ్రామాలలో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామాల నాయకులు, ప్రజలు జాతీయ జెండాలు ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలు నిర్వహించి బహుమతులు ఇచ్చారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...** 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ములుకనూర్ అంబేద్కర్ చౌరస్తాలో 76 వ, గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, పిడిశెట్టి కనకయ్య, బోజ్జపురి అశోక్ ముఖర్జీ, ఊస కోయిల ప్రకాష్,ఆదరి రవీందర్, కొలుగురి రాజు,సీనియర్ నాయకులు, మహిళ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో...**భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముల్కనూర్ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, పైడిపెల్లి పృధ్వీరాజ్ గౌడ్, మ్యకల రాజు, ఉసకోయిల కిషన్, పొడిటి భిక్షపతి, బొజ్జపురి పృధ్వీరాజ్, అంభీర్ కవిత, దొంగల వేణు, అయిత సాయి తేజ, దొంగల రాణా ప్రతాప్, బండారి కరుణాకర్, లక్కిరెడ్డి మల్లారెడ్డి, అలుగు భాస్కర్, గుండేటి శ్రీధర్, మార్పాటి కరుణాకర్ రెడ్డి, చిర్ర రాజు, బొమ్మిశెట్టి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మమునూరీరు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్యశారద







**వర్ధన్నపేట జనవరి 26 (ప్రజా జ్యోతి ):** ఖమ్మం , వరంగల్ మామునూరు హైవే రోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. ఖమ్మం నుంచి ఐరన్ లోడ్ తో వరంగల్ వైపు వస్తున్న భారీ వాహనం అదుపుతప్పి అటువైపు వెళుతున్న రెండు ఆటో లపై పడడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా ఒక్కరూ ఎంజీఎం లో ఒక్కరూ చనిపోయారు. గాయపడ్డ ఇద్దరిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతులను స్వస్థలాలకు తరలించాలని. నిమిత్తం 108 వాహనాల ద్వారా గాయపడ్డ వారిని మెరుగైన చికిత్స అందించుటకు ఎంజిఎంకు పంపిస్తూ మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులని ఆదేశించారు. ట్రక్ డ్రైవర్ మద్యం త్రాగి డ్రైవ్ చేయడం కారణంగానే ప్రమాదం జరిగిందని, అతన్ని మామునూరు పోలీసుల కస్టడీలో అన్నారు. అనంతరం ఎంజీయంలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు. ఈ ఘటనా స్థలంలో సిపి అంబర్ కిషోర్ ఝా ,డీసీపీ రవీందర్ , మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తాసిల్దార్ లో నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి. ఈఈ జితేందర్ రెడ్డిఎం.హెచ్.ఓ సాంబశివరావు తదితరులు ఉన్నారు.

## మంత్రి సీతక్క చేతులమీదుగా ఉత్తమ అధికారి ప్రశంసా పత్రం అందుకున్న చేరాలు




**మంగపేట, జనవరి 26(ప్రజా జ్యోతి ):**76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంగపేట మండలంలోని మండలవ్యవసాయ అధికారి చేరాలు కు ఆదివారం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గత కొన్ని సంవత్సరాలనుండి మంగపేట వ్యవసాయ ఆదికారిగా విధులు నిర్వర్తిస్తున్న చేరాలు మండల ప్రజలందరికీ సుపరిచితుడు వ్యవసాయరంగంలో రైతులకు మెలకువలు నేర్పడంలో మండలంలోని అన్ని వర్గాల రైతుల అభిమానాన్ని సంపాదించగలిగారు. వృత్తిలో తనదైన శైలిలో రాణిస్తూ మండలంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. ఉత్తమ అధికారిగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడాన్ని సంతోషిస్తూ మిత్రులు శ్రేయోభిలాషులు పలు రాజకీయ పార్టీల నాయకులు, తోటి ఉద్యోగులు చేరాలుకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో వృత్తి పరంగా ఎంతో ఎదగాలని ఎన్నో అవార్డులు ప్రశంసా పత్రాలు పదోన్నతులు పొందాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మంగపేట, జనవరి 26(ప్రజా జ్యోతి ):**బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ చిట్యాల నరేష్ తల్లి చిట్యాల మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25%నెస్త్ర% బియ్యం,మూడు వేల రూపాయల ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ, పార్టీ నాయకులు మూగల రమేష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా వారియర్స్ ముగల రాము,సాధనపల్లి రవి,బొడ మహేష్,చిట్యాల రవీందర్, కేశవులు,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**మంగపేట ,జనవరి 26 (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.మండల రెవెన్యూ కార్యాలయం లో మరియు మండల పరిషత్ కార్యాలయంలో,రైతు సేవా సంఘం,పోలీస్ స్టేషన్ లో ,అంగన్వాడీ కేంద్రం గ్రామపంచాయతీ,ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో, అన్ని కార్యాలయల్లో ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ నేటి భారతదేశ రాజ్యాంగ అమలులోనికి వచ్చిన రోజు మన దేశాన్ని గణతంత్ర దేశంగా ప్రకటించుకున్న మని భారత దేశ ప్రజలంతా కలిసి జరుపుకునే అతి పెద్ద జాతీయ పండుగ ఈరోజు నీ గణతంత్ర దినోత్సవం విశ్వ రత్న భూతత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోనికి 1950 నుంచి మన భారతదేశం జనవరి 26న గణతంత్ర దినోత్సవం జాతీయ పండుగగా అని రంగ వైభవంగా జరుపుకుంటున్నాం బ్రిటిష్ కాలం నాటి భారత ప్రభుత్వం చట్టం రద్దయి భారతదేశం సర్వ సత్యం స్వామ్య వాది లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిందని భారత రాజ్యాంగం ఏర్పడిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్,ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి,స్థానిక ఎస్ఐ మరియు మండల పార్టీ నాయకులు,ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వైష్ణవిస్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**మంగపేట, జనవరి 26(ప్రజా జ్యోతి ):**మంగపేట మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవిస్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకకు ముఖ్య అతిధిగా మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి జెండా ఆవిష్కరణ చేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. వేడుకలో విద్యార్థులు నృత్యం, నాటకాలు, దేశ యోధుల వేశాదారణాలలో అలరించారు.ఈ వేడుకలలో స్కూల్ కరస్పండెంట్ రావుల రాజేశ్వర్ రావు, రాజా , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యాభారతి హైస్కూల్ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**సంగెం,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్ లో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషధారణలతో మార్చి ఫస్ట్ చేస్తూ స్కూల్ నుండి సంగెం గాంధీ సెంటర్ వరకు ర్యాలీ తీస్తూ గ్రంథాలయం ఆటో స్టాండ్ ఇందిరాగాంధీ విగ్రహం ల వద్ద జెండా ఆవిష్కరణల లో పాల్గొన్నారు.విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పోషాల మధు,ఉపాధ్యాయులు శ్రీనివాస్,సురేష్,శ్రీను, దీక్షిత్,రాజు, వినోద్,ఉష జ్యోతి,భవాని, మధులిత,సంధ్య, మౌనిక,హారిక, అనిత,తదితరులు పాల్గొన్నారు

## వివిధ రంగాలలో రాణిస్తూ ఉత్తమ పురస్కారాలు అందుకున్న ముల్కనూర్ వాసులు





**భీమదేవరపల్లి జనవరి 26 ప్రజా జ్యోతి....** వివిధ రంగాలలో రాణించిన అధికారులకు ఉత్తమ పురస్కారాల అవార్డులను అందజేశారు. ఆదివారం 26వ జనవరి పురస్కరించుకొని మండలంలోనివివిధ రంగాలలో రాణిస్తున్న ఉద్యోగస్తులు 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయా శాఖలలో ఉత్తమ పురస్కారాలు అందుకొని రాణిస్తున్నారు. భీమదేవరపల్లి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ , వంగర పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కూన యాదగిరి, అంగన్వాడీ టీచర్ చుంచు రజిత హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సిపి అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా అవార్డు అందుకోగా, ముల్కనూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు కరీంనగర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చైల్డ్ వెల్ఫేర్ విభాగం నుండి మాడుగుల రమేష్, విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ రమేష్ బాబు చేతుల మీదుగా అలిగి రెడ్డి వెంకటరాజిరెడ్డి ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. గ్రామానికి చెందిన నలుగురికి ఒకేసారి వివిధ రంగాలలో ఉత్తమ పురస్కారాలు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు**

**సర్కారు బడులను కాపాడుకుందాం**

**విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేసిన డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు**



**తుంగతుర్తి, జనవరి 26, (ప్రజా జ్యోతి) :** కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు పేర్కొన్నారు.ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కోవడం తక్కువగా భావించే పద్ధతి పోవాలని, ప్రభుత్వ పాఠశాల పిల్లలు ప్రతిభ గల పిడుగులున్నారన్నారు. ప్రభుత్వ విద్య పటిష్టతే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.సమస్యలుంటే పోరాడి సాధించుకోవాలని, టీచర్లు సైతం నిత్య విద్యార్థుల వలె అధ్యయనం చేసి టీచర్లు వృత్తి ధర్మాన్ని పాటిస్తున్నారన్నారు. నేనూ ప్రభుత్వ బడిలోనే చదువుకున్నానని, నన్ను చూసి మా టీచర్లు సంతోష పడతారన్నారు. విద్యార్థి ఎదుగుదల టీచర్లకే సాధ్యమని స్పష్టం చేశారు.డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని, రిచ్ కల్చర్ పేరుతో తప్పుడు మార్గాలు పట్టొద్దని, సమాజం కోసం పరితపించే గుణాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల నమ్మకం నిలబెట్టుకునేలాగా విద్యార్థులు కష్టపడాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకర్షించాయి. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు ఓరుగంటి సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారులు సుభాష్ శ్రీనివాస్, బహుమతులు అందజేయగా, గుడిపాటి ఫకీర్ జ్ఞాపకార్థం సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,రేగటి భాస్కర్ సహకారంతో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, గుజ్జ భాస్కర్, సహదేవ్, రవికుమార్, రాజు, రాజన్న, శ్రీనివాస్, నవీన్ ప్రసాద్, మధుకర్,కృష్ణవేణి, ఉమారాణి, లావణ్య, సునీత, సిఆర్పి సరిత, మల్లయ్య,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**.వివిధ వేశాధారణతో అలరించిన చిన్నారులు**

**చింతపల్లి జనవరి 26 (ప్రజాజ్యోతి)**చింతపల్లి మండల వ్యాప్తంగా 76 వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.పలు పాఠశాలల్లో స్వతంత్ర సమరయోధుల వేశాధారణ వేసి అలరించారు.వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ కార్యాలయాలముందు జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా:అంబేద్కర్ తో పాటు స్వతంత్ర సమరయోధుల చిత్ర పటాలకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, రెవెన్యూ సిబ్బంది, పోలీసు అధికారులు, గ్రామాలల్లో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



**నాగారం జనవరి 26 ప్రజా జ్యోతి. :** నాగారం మండలం వర్ధమానుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991- 92 సంవత్సరంలో పదవ తరగతి చదివిన తోటి స్నేహితులు ఎవరికీ ఆపద వచ్చిన సాధ్యమైనంత వరకు అందరూ సహకరించుకుంటూ వస్తున్న సందర్భంలో దాసరి రవి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నందున విషయాన్ని గ్రహించి తోటి స్నేహితులు బృందం దర్శన వెంకన్న. అయినాల అశోక్ కుమార్ ,కొత్త సోమిరెడ్డి, పడాల వెంకన్న, మారపాక అంజయ్య మారపాక పిచ్చయ్య, బుర్ర ఎల్లయ్య గార్లు, స్పందించి సుమారు పదివేల రూపాయల విలువచేసే నిత్యవసర వస్తువులతో ఆదుకోవడం జరిగింది. ఇలా ఇబ్బందులో పలువురు గ్రామస్తులు అభినందించడం జరిగింది.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఆరోగ్య మిత్ర



**గరిడేపల్లి,జనవరి 26(ప్రజా జ్యోతి):**గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం (ఆరోగ్యశ్రీ)ఆరోగ్య మిత్ర అందుకున్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన అమ్మనబోయిన గురుప్రసాద్ యాదవ్ ఉత్తమ ఆరోగ్య మిత్ర అవార్డు అందుకున్నారు.గురు ప్రసాద్ 17 సంవత్సరాలుగా ఆరోగ్య మిత్ర కొనసాగుతూ కల్మల్ చెరువు ప్రాథమిక హాస్పిటల్ లో కొంత కాలం చేసి ప్రస్తుతం హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో విధులు నిర్వర్తిస్తున్నారు.ఇన్ని సంవత్సరం నిరీక్షణకు ఈ ప్రశంసా పత్రం అందుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఉత్తమ ఆరోగ్య మిత్ర రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులకు పెద్దపీట వేస్తున్న ప్రజాప్రభుత్వం

**తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి**

**గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి**



**తుంగతుర్తి, జనవరి 26, (ప్రజా జ్యోతి) :** ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం 76 వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండాను మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు.గత ప్రభుత్వం చేయని రుణమాఫీని సీఎం రేవంత్ రెడ్డి తన భుజాలపై వేసుకుని ఏక కాలంలో రూ.21వేల కోట్లు మాఫీ చేశారని తెలిపారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి రూ.1100 కోట్ల బోనస్ అందచేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్ని కష్టాలను ఎదుర్కొంటున్నప్పటికి రైతులను, నేతన్నలను మరవవద్దని సీఎం పేర్కొన్నట్లు తెలిపారు. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు రూ.2 లక్షల రుణమాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వంలో రుణమాఫీ చేస్తే వడ్డీ కిందికే పోయేదన్నారు. ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహించి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో డైరెక్టర్ల అందరితో కలిసి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాజ్ క్రాప్ గార్డ్ ఫౌండేషన్ లిమిటెడ్ వారి ధర్మాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతుల అందజేత..

**ధర్మాజ్ ఫౌండేషన్ ద్వారా పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్,పెన్స్ బహుకరణ...**

**ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన పాఠశాల సిబ్బంది..**

**దేవరకొండ జనవరి 26 (ప్రజా జ్యోతి )** దేశి, విదేశాలలో ప్రసిద్ధి గాంచిన ప్రముఖ దిగ్గజ పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్ కంపెనీ అయినా ధర్మాజ్ క్రాప్ గార్డు లిమిటెడ్ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం తాటికొల్లు గ్రామంలో నిర్వహించిన ధర్మజ్ ఫౌండేషన్ ద్వారా కంపెనీ జోనల్ మేనేజర్ అయిన అరుణ్ కుమార్ ఆదేశానుసారం మిర్యాలగూడ టెరిటరీ మేనేజర్ అయిన ఎర్ర విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తాటికొల్లు గ్రామంలో పదో తరగతి విద్యార్థులకు కంపెనీకి సంబంధించిన ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు,నోట్ బుక్స్ ను పాఠశాల హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణి చేశారు . అనంతరం టెరిటరీ మేనేజర్ ఎర్ర విజయ్ కుమార్ మాట్లాడుతూ ధర్మజ్ ఫౌ ండేషన్ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని అన్నీ రాష్ట్రాలలో మరియు ఇతర దేశాలలో కూడా అనేక సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు ఎంతోమంది పేద విద్యార్థులు చదు వుకోవాలని ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితి రీత్యా చదవ లేకుండా పోతున్నారు అలాంటి వారి కోసం ధర్మాజ్ ఫౌండేషన్ వారు అనేక ప్రభుత్వ పాఠశాలలో సేవా కార్యక్రమాలు మరియు స్కాలర్షిప్ వంటివి ఇవ్వడం జరుగుతుందని తెలి పారు . ఇలాంటి పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని అలాంటి వారికి ధర్మా జ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహాయం ఉంటుందని అని అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇలాం టి సేవా కార్యక్రమాలు ధర్మాజ్ ఫౌండేషన్ వారు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు పేద విద్యార్థులకు ఎన్నో రకాలుగా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు ధర్మాజీ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు



**జర్నలిస్టులకు తేనీటి విందు**

**క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు త్వరలోనే మంత్రి చేతుల మీదుగా బహుమతులు**



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రెస్ క్లబ్ భవనంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పులిమామిడి మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన అనంతరం జర్నలిస్టులందరికీ నల్లగొండ ప్రెస్ క్లబ్ తరపున కార్యదర్శి గాదె రమేష్, కోశాధికారి దండంపల్లి రవికుమార్ లతో కలిసి గణతం త్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులందరూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తదనంతరం కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టు మిత్రులకు మిఠాయిలు పంపిణీ చేసి అల్పాహార, తేనీటి విందు కూడా ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు రెండు రో జులపాటు నిర్వహించిన క్రీడా పోటీ ల్లో విజేతలకు అదే విధంగా రన్న రప్ లకు బహుమతుల ప్రధానం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చే తుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని త్వరలో తలపెడుతామని వెల్లడించారు. అదే విధంగా నల్లగొండ ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఐకాన్ ఆ సుపత్రి సౌజన్యంతో సిద్ధం చేసి ఒకే వేదికపై క్రీడా బహుమతులు, హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అట్ట హాసంగా చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సలహాదారు గుండగోని జయ శంకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరెడ్డి, సల్వాది జానయ్య, ఎన్నమల్ల రమేష్ బాబు, షరీఫ్, జానీ బాయ్, వెంకట మధు, నరేందర్, కత్తుల హరి,సివిఆర్ మధు, కత్తుల యాదగిరి, పెద్దగోని మధు, గిరి, చంద్రశేఖర్, సందీప్, వాడపల్లి మధు, సతీష్, యాదగిరి జనార్ధన్, సాయి, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, దినేష్ ఆసిఫ్, స్వామి, రాజు, ఏం. సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అడ్డగూడూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి):** అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ను ఎగరవేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జనవరి 26,బాబా సాహెబ్ అంబెడ్కర్ రచన పుణ్యం, ప్రజాస్వామ్యం కి ఊపిరి రాజ్యాంగం అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డీసీసీ కార్యదర్శి నిమ్మనగోటి జోజీ,పాశం సత్యనారాయణ,బాలెంల సైదులు, శ్రీనివాస్ రెడ్డి గోలి రాంరెడ్డి యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మేకల పవన్ మహిళా విభాగం నాయకులు గుత్త వినోద,దాసరి వీరలక్ష్మి, పసునూరి లక్ష్మి,బోల్ల బువమ్మ,మెతుకు ముత్తమ్మ,భాగ్య, సీనియర్ నాయకులు బాలెంల సురేష్,బాలెంల మల్లేష్,డప్పు వెంకన్న,మత్స్యగిరి, జనార్ధన్, నరేష్,మహేం దర్,నరేందర్,జీవన్,మల్లేష్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయి

**లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి**

**6 నెలల్లో మంత్రి కోమటిరెడ్డి తో కలిసి గృహ ప్రవేశాలు**

**రేషన్ కార్డు మంజూరైన వారికి ప్రతినెల రేషన్**

**నేటి నుండి రైతు భరోసా కింద డబ్బుల జమ**

**నల్గొండ జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్**

**గుండ్లపల్లి లో లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల అందజేత**





**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, నల్గొండ జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ఈ 4 పథకాల అమలులో భాగంగా ఆమె నల్గొండ జిల్లా నల్గొండ మండలం, గుండ్లపల్లి గ్రామంలో ఈ 4 పథకాల కింద లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను అందజేశారు.115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు ఉత్తర్వులను అందజేయగా, 90 మందికి రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా కింద 12మందికి, అలాగే రైతు భరోసా కింద 652 మంది రైతులకు లబ్ధిని చేకూర్చే పత్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నోడల్ అధికారి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం రోజున ఆదివారం అత్యంత అట్టహాసంగా పైనాలుగు పథకాలను అన్ని జిల్లాలలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ పథకాల కింద లబ్ధి రానివారు బాధపడాల్సిన అవసరం లేదని, ఈ అన్ని పథకాలు నిరంతరం కొనసాగుతాయని, వీటికి ఎలాంటి ఆఖరి తేదీ అన్నది లేదని తెలిపారు. గుండ్లపల్లి గ్రామంలో ఇండ్లు మంజూరు చేసిన 115 మంది లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని, 6 నెలల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి గృహప్రవేశాలకు వస్తామని అన్నారు.అలాగే నిరుపేదలు, కార్డు లేనివారికి 90 మందికి గుండ్లపల్లిలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, వారందరికీ ప్రతినెల ప్రభుత్వం రేషన్ అందిస్తుందని తెలిపారు. 2023- 24 సంవత్సరంలో ఉపాధి హామీ జాబు కార్డు కలిగి ఉండి నెలకు కనీసం 20 రోజులు పని చేసిన 12 మందికి గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఒక్కో విడత 6000 చొప్పున 12 వేల రూపాయలను వ్యవసాయ కూలీలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతున్నదని ఆమె వెల్లడించారు. రైతు భరోసా లో భాగంగా 652 మంది రైతులకు సంవత్సరానికి 12000 చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, నేటి నుండే వారి వారి అకౌంట్లో డబ్బులు జమవుతాయని, ఈ మొత్తం తో రైతులు వారి వ్యవసాయ కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను గుండ్లపల్లి లో పండగ వాతావరణం లో నిర్వహించిన ఈ కార్యక్రమాలను ప్రారంభానికి రావడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం కలిగినప్పుడే పండగని అన్నారు. ఇలాంటి పండుగ వాతావరణం గణతంత్ర దినోత్సవం రోజు రాష్ట్రవ్యాప్తంగా కలిగిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కింద నిరుపేదలకు లబ్ధి కలిగించడం సంతోషమని తెలిపారు. గుండ్లపల్లి గ్రామంలో అత్యంత నిరుపేదలు, వెనుకబడిన వారు ఉన్నందున ఈ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో భాగంగా 115 మందికి ఇండ్లు, 90 మందికి రేషన్ కార్డులు, 652 మందికి రైతు భరోసా, 12 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద మంజూరి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఆమె వెల్లడించారు.ఇవి నిరంతర ప్రక్రియ అని, కొనసాగుతాయని, రానివారు ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని తెలిపారు. అన్ని పథకాలు ఎలాంటి వ్యత్యాసం లేకుండా, పక్షపాతం లేకుండా స్యాచురేషన్ పద్ధతిలో అందిస్తున్నామని తెలిపారు. ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి విడుతన ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అనంతరం తక్కిన వారికి కూడా మంజూరు చేస్తామని ఆమె వెల్లడించారు.అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కోసిగి మండలం చంద్రవంచ లో ప్రారంభించిన నాలుగు పథకాల ప్రారంభ కార్యక్రమాలను ఆన్లైన్ ద్వారా ప్రజలు తిలకించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# విద్యుత్ ఉత్తమ ఏఈకి ప్రశంసా పత్రం అందజేత



ప్రశంస పత్రం అందుకుంటున్న ఏఈ లక్ష్మీనరసింహ

**రామారెడ్డి జనవరి 26 (ప్రజా జ్యోతి):** రామారెడ్డి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఏఈగా పనిచేస్తున్న లక్ష్మీ నరసింహ ఉత్తమ విద్యుత్ అధికారిగా జేజనవరి 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి స్థానిక ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా ఉన్నత అధికారులు, పాల్గొన్నారు. రామారెడ్డి మండల గ్రామ ప్రజలు ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకోవడం పై మండల విద్యుత్ శాఖ సిబ్బంది, ప్రజలు, రైతులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత



మాజీ సర్పంచ్ గిరెడ్డి మహేందర్ రెడ్డి

**రామారెడ్డి జనవరి 26 (ప్రజా జ్యోతి) :** రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామంలో క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క మ్యాచ్ కి స్పాన్సర్ గా గ్రామ మాజీ సర్పంచ్ గీ రెడ్డి మహేందర్ రెడ్డి జనవరి 26 రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా పాఠశాల క్రీడాకారులకు బహుమతిగా క్రికెట్ కిట్ సుమారు పదివేల రూపాయల విలువ గల వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ సాయిలు, సదాశినగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ, గ్రామ రైతు కమిటీ అధ్యక్షుడు నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బండి బుచ్చయ్య, చాకలి నరేందర్, చాకలి సాయిలు, గాండ్ల ప్రవీణ్, గాండ్ల రవి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ సొసైటీ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి

**రామారెడ్డి జనవరి 26 (ప్రజా జ్యోతి):** రామారెడ్డి ఉమ్మడి మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ మర్రి సదాశివరెడ్డి ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగ జెండా వందన కార్యక్రమం నిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ పశుపతి, డైరెక్టర్లు భాస్కర్, నర్సవ్వ, బత్తుల రాములు, ఉమామహేశ్వర్ రావు, లక్ష్మ గౌడ్, సీఈఓ భైరయ్య, సిబ్బంది లింగమూర్తి, భైరేష్, గంగరాజు,బుస నవీన్, రాజు, నబీ, భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేసిన మాజీ సర్పంచ్ ఏకార్ పాషా.



**రెంజల్, జనవరి 26(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలకు రిపబ్లిక్ డే సందర్భంగా 16 వేల విలువ గల సౌండ్ సిస్టం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేయడం జరిగిందన్నారు. అనంతరం పిల్లలకు బహుమతులను పంపిణీ చేసి, పిల్లలు సెల్ఫోన్లకు దూరంగా ఉండే విధంగా చూడాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఎందుకంటే సెల్ ఫోన్ల ద్వారానే పిల్లలు చెడు వ్యసనాలకు గురవుతున్నారని ఆయన తెలియజేస్తు పాఠశాలకు ఎలాంటి అవసరాలు ఉన్న తమకు తోచిన సాయం ఎల్లవేళలా చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జావిదోద్దిన్, నితిన్,కంఠం గంగారాం, నగేష్, కుర్మా సాయిలు, గోపి కృష్ణ, రామన్న, మరియు పాఠశాల బృందం,, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నూతన సంక్షేమ పథకాల ప్రొసిడింగ్ అందజేత








**రామారెడ్డి జనవరి 26 (ప్రజా జ్యోతి):** రామారెడ్డి మండల కేంద్రంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆదివారం కన్నాపూర్ తండాలో నాలుగు పథకాల ప్రొసీడింగ్ లను అందజేశారు. ఆత్మీయ భరోసా 19 మంది లబ్ధిదారులకు, రైతు భరోసా 116 మందికి, రేషన్ కార్డులు 48 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 17 మందికి అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు లక్మగౌడ్, రావుఫ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగు వర్గాల ను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఇందిరమ్మ కాలం నుండి అనుదినం ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని పేదల అభ్యున్నతి కోసం ఒక పాటు పాడుతున్న ప్రభుత్వమని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలను దశ లవారీగా అమలు చేసి సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ సువర్ణ, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, మండల వెటర్నరీ డాక్టర్ రామచందర్, వ్యవసాయ శాఖ అధికారి భాగ్యశ్రీ, ఏపీవో ధర్మారెడ్డి, స్థానిక ఎస్సై నరేష్, ఆర్ ఐ రవి కిరన్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాహుఫ్ , పంచాయతీ కార్యదర్శి స్రవంతి, నాయకులు గోవింద నాయక్, మాజీ సర్పంచ్ చందర్ నాయక్, ఉప సర్పంచ్ సర్మన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో అభివృద్ధి పథకాల ప్రారంభం







**రాజంపేట (కామారెడ్డి), జనవరి 26 (ప్రజా జ్యోతి) :** కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాల అమలుకు నాంది పలుకుతూ లబ్ధిదారులకు అభివృద్ధి పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జాయింట్ కలెక్టర్ విక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రధాన కార్యక్రమాలు: ఇందిరమ్మ ఇండ్లు:178 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. రైతు భరోసా పథకం:546 మంది రైతులకు 1124 ఎకరాల భూమిపై ?67,45,606 లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా:భూమిలేని రైతు కూలీలకు 8 మంది లబ్ధిదారులకు ?12,000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. రేషన్ కార్డుల పంపిణీ:36 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేయగా, 61 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు.ఇంకా 98 మంది వినతిపత్రాలు సమర్పించగా, అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తామని అధికారుల హామీ ఇచ్చారు. షబ్బీర్ అలీ ప్రసంగం: ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా పేదలకు పథకాలను అందించడంలో వెనుకడుగు వేయలేదు. మాట తప్పని, మడమ తిప్పని పార్టీగా కాంగ్రెస్ సేవ చేస్తోంది. అభివృద్ధి పనులతో ప్రతిపక్షాల విమర్శలకు సమాధానం ఇస్తున్నాం. గూడెం గ్రామం నుండి పథకాలను ప్రారంభించడం ఎంతో సంతోషకరం. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతారని నమ్మకం ఉంది, అన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి....



"బార్"లో బహుమతుల ప్రధానం.

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ అనేక మందికి మహనీయుల త్యాగాలతో భారత దేశ స్వతంత్రం సాధించిందని వారి త్యాగాలు ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించిందని రాజ్యాంగ ప్ స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు గణతంత్ర వారసత్వాన్ని కొనసాగించాలని అన్నారు గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల విజేతలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అతిథిగా జిల్లాకోర్టు ప్రాంగణంలోని పిపి గంగారెడ్డి మెమోరియల్ హల్ లో బహుమతులు ప్రధానం చేసినట్లు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. క్రీడలలో గణతంత్ర స్ఫూర్తిని నింపి వివిధ రకాల క్రీడలను నిర్వహించినట్లు తెలియజేశారు. జిల్లాజడ్జి సునీత మాట్లాడుతూ ఆటలు అందరిని ఆలరించాయని అన్నారు.



బహుమతులు మరింత క్రీడల పురోగతికి పురికొల్పాలని ఆమె ఆకాంక్షించారు.న్యాయమూర్తులకు,న్యాయవాదులకు,పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కు,న్యాయసిబ్బందికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జిలు కనకదుర్గ,శ్రీనివాస్, ఆశాలత, సీనియర్ సివిల్ జడ్జిలు పద్మావతి, శ్రీకాంత్ బాబు జూనియర్ సివిల్ జడ్జిలు ఖుష్బు ఉపాధ్యాయ్, గోపికృష్ణ, చైతన్య, హరి కుమార్,శ్రీనివాసరావు, బార్ ఉపాధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి దొన్పల్ సురేష్,కోశాధికారి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలకు విరాళం అందజేసిన గ్రామస్తులు.



**రెంజల్, జనవరి 26(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలకు రిపబ్లిక్ డే సందర్భంగా గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ జావిదోద్దిన్ 5000వేలు, లచ్చావార్ నితిన్ 5000వేలు,మహేష్ 5000వేలు, కంఠం గంగారాం 3000వేలు, నగేష్ 3000వేలు, రామన్న 2000వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని తల్లిదండ్రులు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఏకార్ పాషా, గ్రామ పెద్దలు పాఠశాల సిబ్బంది రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, గంగారం, పరశురాం, గంగారం, పద్మలత, జ్యోతి, సంధ్య, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుంది


## ప్రెస్ క్లబ్ లో ఘనంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు .

## పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామకృష్ణ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందని,రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని, రాజ్యాంగం ద్వారానే హక్కులు విధులు ఈనాడు ప్రతి ఒక్కరం పొందుతున్నామని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శి బైరీ శేఖర్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శి బైర శేఖర్ లు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం తో పాటు స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఎందరో త్యాగదనుల వల్ల స్వాతంత్ర్యం సిద్ధిస్తే, జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అప్పటి నుంచి ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ మన హక్కులు పొందుతున్నామన్నారు.భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు ఉన్న శాంతియుతంగా కలసి మెలసి ఉంటున్నామని, గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. ప్రతి పౌరుడు సామరస్యంతో జీవించడానికి మన రాజ్యాంగం పునాది వేసిందన్నారు. ఈ రోజు మనం ఈ చారిత్రాత్మక రోజున భారతీయులమైన మనమందరం గర్వించాల్సిన విషయం అన్నారు.76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన క్రికెట్, క్యారం, షటిల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఐశ్వర్యం హోమ్స్ మధు చేతుల మీదుగా అందించారు. క్యారంలో కర్క రమేష్ (ప్రజా పక్షం), రాజు (నవ తెలంగాణ), ద్వితీయ బహుమతి సుభాష్ మనం-అంజనేయులు, షటిల్ లో శ్రీకాంత్ సిరిగాద ప్రసాద్, చేస్ లో శ్రీకాంత్ టి న్యూస్, క్రికెట్ ఇందూరు 11 జట్టులకు మొదటి బహుమతులు అందజేశారు. అనంతరం ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి, అర్గనైజర్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోవిందరాజు, కార్యనిర్వాక కార్యదర్శి మండే మోహన్, కోశాధికారి కొర్న సందీప్, కార్యవర్గ సభ్యులు ,నగర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



క్యాంప్ కార్యాలయం వద్ద జెండావిష్కరణ

స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.రెపరెపలాడుతున్న త్రివర్ణ పథకానికి గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని అలపించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్,తాసిల్దార్ శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్,వైస్ చైర్మన్ నయీముద్దీన్,గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు భోగశేఖర్,నాయకులు సత్యం గౌడ్,నాగరాజు గౌడ్,జ్ఞానేశ్వర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



జాతీయ జెండాను ఆవిష్కరించిన

జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి )** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం నాడు జాతీయ జెండాను మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం లావణ్య రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి,మామిళ్ళ ఆంజనేయులు, భీమరి కిషోర్, ఆర్ కే. శ్రీనివాస్ జయరాజ్,యశోద, గాయత్రి, సులోచన, మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, పట్టణ పార్టీ కో కన్వీనర్లు కృష్ణ గౌడ్, లింగారెడ్డి,జుబేర్,మాజీ కౌన్సిలర్లు చంద్రకళ,మాయ. మల్లేశం, సలాం, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**కొల్చారం (ప్రజాజ్యోతి )** 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం నాడు మండల వ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెప రెపలాడింది.మండల పరిషత్ కార్యాలయం, మండల తహసిల్దార్, వ్యవసాయ, ఈజీఎస్, పోలీస్ స్టేషన్, కస్తూర్బా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గురుకుల పాఠశాల, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద యువజన సంఘాల ప్రాంగణాలలో సంబంధిత అధికారులు జెండా ను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శులు, యువజన, కుల సంఘాల అధ్యక్షులు, జెండాను ఆవిష్కరించారు. మండల అభివృద్ధి అధికారి కృష్ణవేణి తహసీల్దార్ గపార్ మియా, ఎస్సై మహమ్మద్ గౌస్,ఏపీవో మైపాల్ రెడ్డి, డాక్టర్ రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ముదిరాజ్ సంగం ఉపాధ్యక్షుడు సుదర్శన్, సంఘమిత్ర ఉపాధ్యక్షుడు శేఖర్, రాజా గౌడ్, సంఘమేశ్వర్,శేఖర్, మహేశ్వర్ రెడ్డి, ప్రభాకర్, చైర్మన్ మనోహర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి లో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

-వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 26 :** మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు అన్ని గ్రామాల్లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి వెంకటేశం , కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు , %హదీ×% బ్యాంక్ వద్ద మేనేజర్ నర్సయ్య , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం పద్మ ,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి, సమీకృత బాలికల వసతి గృహం వద్ద వార్డెన్ నర్సమ్మ ,ఎంపీడీవో కార్యాలయం వద్ద ,ఎంపిడివో శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఆంజనేయులు, అగ్రికల్చర్ కార్యాలయం వద్ద ఏ డి ఏ పుణ్యవతి, పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద డి ఈ ఈ అమరేశ్వర్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం సంగమేశ్వర్, పశు వైద్య కార్యాలయం వద్ద , అసిస్టెంట్ చేన్నయ్య, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ శ్రీకాంత్,



ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ బాలరాజ్ ,ఆదర్శ వసతి గృహం వద్ద, ఎస్టీ వసతి గృహం వద్ద ఇన్చార్జ్ వార్డెన్ జయరాజ్, బీసీ హాస్టల్ వద్ద వార్డెన్ ప్రణయ్ కుమార్ . ఎస్టి మినీ గురుకులంలో శ్రీ ప్రియ, మండల పరిధి అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయ వద్ద పంచాయతీ, స్పెషల్ ఆఫీసర్ ,కార్యదర్శులు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు,అంగన్వాడీ కేంద్రాలవద్ద అంగన్వాడీ టీచర్లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు



అనంతరం ఆయా పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషధారణలలో ఆకట్టుకున్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజు నాయక్ , బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్, నాయకులు అమర్ సింగ్ రాథోడ్,కౌడిపల్లి హై స్కూల్ మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జగన్, అధికారులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు

## ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో సజావుగా సాగిన ప్రజా పాలన...





- ప్రజా పాలనలో నాలుగు పథకాలు ప్రవేశపెట్టిన అధికారులు
- నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా పథకాలకు ప్రొజెటింగ్ పంపిణీ చేసిన అధికారులు

**మనోహరాబాద్, జనవరి 26 ( ప్రజా జ్యోతి)** మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా ఆదివారం,సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేహల మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అధికారులు మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో ప్రారంభించా రు.ప్రత్యేక అధికారి ఈఈ నర్సింలు ఎమ్మార్వో చంద్ర శేఖర్ రెడ్డి ,ఎంపీడీఓ వేంకటేశ్వర్ రెడ్డి, ఎంపీఓ లక్ష్మి నర్సింలు పాల్గొని గ్రామ తాజా మాజీ సర్పంచి ప్రభావతి పెటన్న ఈఓ స్వామీ తో కలిసి నిర్వహించారు.మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించిన తర్వాత ఎంపీఓ లక్ష్మి నర్సింలు పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం లబ్ధిదారుల జాబితా లో ఉన్న అర్హులకు పట్టాలు పంపిణీ చేశారు. రాని వారు గ్రామ పంచాయతీ లో లేదా మండల ఆఫీలో లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాని వారు ఆందోళన చేయొద్దు ఇదంతా నీరంతా పక్రియ ఎప్పుడూ ఆయన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఎలక్షన్ రెడ్డి, చంద్ర శేఖ ర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,నర్సింలు గ్రామస్థులు అధికారుకు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఘనంగా జెండా పండుగ





**మర్కూక్ జనవరి 26(ప్రజాజ్యోతి ) :** 26వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. తహశీల్దారు కార్యాలయం ముందు తహశీల్దారు అరిఫా, ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎంపిడిఓ, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ దామోదర్, ఎంఈఓ కార్యాలయం ముందు ఎంఈఓ రాములు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే పాఠశాలలో, అంగనవాడీ కేంద్రాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో, యువత యువజన సంఘం సభ్యులు, కార్మికులు, మహిళలు జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఇప్పలగూడెం గ్రామంలో గ్రామ సెక్రటరీ నీలిమ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి మాజీ సర్పంచ్ ప్రసన్న సుధాకర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ రాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద నాగిరెడ్డి మాజీ వార్డ్ మెంబర్లు తిరుపతి రెడ్డి అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు మున్సిపల్ సిబ్బంది జెండా పండగ కార్యక్రమంలో వివిధ పార్టీల నేత`లు, ప్రజాప్రతినిధులు, ఉపాద్యాయులు, యువకులు,చిన్నారులు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

టీఎన్ జిఓ భవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం

**జహీరాబాద్, జనవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జహీరాబాద్ మండలంలో టీఎన్ జిఓ భవన్ నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగినవి. సంఘ అధ్యక్షులు గడ్డం జనార్ధన్ మాట్లాడుతు మనకు రావలసిన 5 డిఏ లు, ఇహెచ్ఎస్ తోందరగా విడుదల చేయలని, సంఘ భవనం కేటాయించాలని ప్రభుత్వం తగిన రీతిలో స్పందన ఉంటుంది అని ఆశభావం వ్యక్తపర్చడం జరిగింది. సంగమేశ్వర్ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతు సంఘ సభ్యులకు వారు అడిగిన సందేహాలకు సమాధానం ఇస్తు ఈ సంవత్సరం మనవ ంందరం సంఘ సభ్యత్వం తీసుకోవాలని, సంఘ పటిష్టతను కాపాడలని కోరడంజరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ బస్వరాజు, కోశాధికారి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు ఆజీం, జి.చంద్ర శేఖర్, మల్లేషం, మహబూబ్ గౌరి, రాచయ్య, శంకర్ జోషి, రాంమోహన్, అబ్దుల్ వాహిద్, మొగులయ్య, జనార్దన్, బస్ లింగయ్య, సయ్యద్ ఖురుషి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత



- నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చక్రవర్తి గౌడ్

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**మండల పరిధిలోని నారాయణపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మరియు పాఠశాలోని 120 మంది విద్యార్థినీ,విద్యార్థులకు నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చక్రవర్తి గౌడ్ తన సొంత నిధులతో బహుమతులను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని,విద్య బోధించిన ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు కృష్ణ,యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ లైన్ మెన్ సురేష్ కు ఉత్తమ అవార్డు



**కొల్చారం (ప్రజాజ్యోతి )** అంకిత భావం తో కృషి చేస్తూ వృత్తి పై నిబద్దత కల్గిన ముగ్గురు అసిస్టెంట్ లైన్ మెన్ లకు ఉత్తమ పురస్కారం లభించింది.76 వ ఘనతంత్ర దినోత్సవం సందర్బంగా మండల కేంద్రం కొల్చారం లోని అసిస్టెంట్ లైన్ మెన్ సురేష్ తో పాటు యాదగిరి, సుధాకర్ లు ఉత్తమ అవార్డు కు ఎంపికై మెదక్ సర్కిల్ లో విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ ( ఎస్ ఈ ఈ ) శంకర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. కాగా నర్సాపూర్ డివిజన్ కొల్చారం సెక్షన్ లో కొల్చారం క్లస్టర్ లో విద్యుత్ బకాయిలను అత్యధికంగా వసూల్ చేసినందుకు శాఖ పరంగా అసిస్టెంట్ లైన్ మెన్ సురేష్ గుర్తించి అవార్డు అందుకున్న ముగ్గురికి కొల్చారం సెక్షన్ తరపున అసిస్టెంట్ ఇంజనీర్ మహమ్మద్ అహ్మద్ అలీ, సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. వృత్తి పరంగా ఎల్లపుడు ఇలాగే ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు.

## ఊరూరా జెండా పండుగ



**జగదేవపూర్:జనవరి26(ప్రజాజ్యోతి):** 26వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. తహశీల్దారు కార్యాలయం ముందు తహశీల్దారు కృష్ణమోహన్, ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎంపిడిఓ యాదగిరి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ చంద్రమోహన్, పీఏసిఎస్ కార్యాలయం ముందు చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంఈఓ కార్యాలయం ముందు ఎంఈఓ మాధవరెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే పాఠశాలలో, అంగనవాడీ కేంద్రాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో, యువత యువజన సంఘం సభ్యులు, కార్మికులు, మహిళలు జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

- ఆయా కార్యాలయాల్లో రెపరెపలాడిన ముువ్వన్నల జెండా
- కొండాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కార్యాలయం ఎదురుగా జెండాను ఆవిష్కరించిన కాయితి సంతోష్
- ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జెండా ఆవిష్కరణ
- కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసిన నూకల సాయి యాదవ్ త్వరలో గ్రామంలో యువకులకు వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేయనున్నట్లు సాయి యాదవ్ తెలిపారు

**మనోహరాబాద్, జనవరి 26 ( ప్రజా జ్యోతి )** మనోహరాబాద్ మండలంలోని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం మండలంలోని కార్యాలయాల పైన మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండలంలోని కొండాపూర్



గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు కు ఆటల పోటీలో గెలుపొందిన వారికి నూకల సాయి యాదవ్, బహుమతులు అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు గెలుపొందిన పాటల పోటీలు కబడ్డీ, కోకో, లాంటి ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి నూకల సాయి యాదవ్, స్కూల్ బ్యాగులు నోట్ బుక్ పెన్నులు పెన్సిళ్లు స్కేల్ కం బాక్స్ లో లాంటి బహుమతులతో పాటు. అంగన్వాడి చిన్నపిల్లలకు ఆట బొమ్మలు బహుమతులుగా అందజేసే తన సత్తా చాటుకున్నారు. సాయి యాదవ్ మాట్లాడుతూ గ్రామానికి గుడి బడి ఎంతో ముఖ్యమని వాటిని అభివృద్ధి చేసే పనిలో భాగంగా ముందు ఉంటానని ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు స్పోర్ట్స్ లో ముందుండేలా చూస్తానని గ్రామానికి తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. గ్రామంలో యువకులకు కూడా వాలీబాల్ టోర్నమెంట్ త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు స్కూల్ వేదికపై తెలిపారు.

# సైబరాబాద్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగిరవేసిన సిపి అవినాష్ మహంతి







**శేరిలింగంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ సీపీ కార్యాలయంలో సీపీ భారత జాతీయ జెండాను ఎగురవేశారు. మరణించిన గొప్ప వ్యక్తుల చిత్రపటాలకు సీపీ నివాళులర్పించారు. వారి గొప్ప త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ సైబరాబాద్ సీపీ పోలీసు సిబ్బందికి పౌరులకు శుభాకాంక్షలు తెలిపారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ...1950లో ఈ రోజున మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అన్నారు. భారతదేశం గణతంత్ర రాజ్యంగా మారింది, ప్రజలు తమ విధిని రూపొందించుకునే సామూహిక శక్తిని పొందారు. ఈ రోజు మన ప్రజాస్వామ్య గణతంత్రాన్ని జరుపుకోవడానికి, దాని సార్వభౌమత్వాన్ని గర్వించాల్సిన రోజు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం యొక్క గొప్ప సూత్రాలను ప్రతిష్టించిన మన రాజ్యాంగ నిర్మాతలకు నా ప్రగాఢ నివాళులు అరి ఎస్తున్నాను. ఈ సందర్భంగా, పోలీసు యూనిఫాం ధరించడం గొప్ప గౌరవం ప్రత్యేక హక్కు అని సిపి నొక్కి చెప్పారు. దేశాభివృద్ధి కోసం మనం పనిచేస్తున్నందున బాధ్యతను తీవ్రంగా తీసుకోవడం, మన విధులను అత్యంత నిబద్ధత, అంకితభావంతో సంప్రదించడం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. విధి నిర్వహణలో వారి విశిష్ట సేవలకు గాను సైబరాబాద్ సిపి పోలీసులకు 29 అతి ఉత్కృష్ట్ సేవా పదక్, 18 ఉత్కృష్ట్ సేవా పదక్‌లను ప్రదానం చేశారు. పాల్గొన్న వారిలో సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ డి. జోయెల్ డేవిస్, ఐపీఎస్ మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ జి, ఐపీఎస్, మేడ్చల్ డిసిపి ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్, బాలానగర్ డిసిపి కె. సురేష్ కుమార్, ఐపీఎస్, రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్. శ్రీనివాస్, ఐపీఎస్, శంషాబాద్ డీసీపీ బి. రాజేష్, డీసీపీ క్రైమ్స్ కె. నరసింహ, ఐపీఎస్, ఉమెన్ %డ% చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ (డబ్ల్యూ అండ్ సీఎస్డబ్ల్యూ) డీసీపీ సృజన కర్ణం, ఈఓడబ్ల్యూ డీసీపీ కె. ప్రసాద్, సైబర్ క్రైమ్స్ డీసీపీ బి. శ్రీబాల, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ సాయి శ్రీ, రోడ్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఎల్సీ నాయక్, మేడ్చల్ ఎస్ఓటీ డీసీపీ శ్రీనివాస్, మాదాపూర్ ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ కె.గుణశేఖర్, అదనంగా ఏడీసీపీలు, ఏసీపీలు, సీఏఓ అకౌంట్స్ వెంకట్ రెడ్డి, సీఏఓ అడ్మిన్ గీత, జేఏఓ సాయి కుమార్, సీటీసీ వైద్యులు సుకుమార్, సరిత, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మిట్ట కోడూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**పరిగి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు లో ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియ చేశారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల విద్యా ప్రగతికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి జగదీశ్వర్, మాజీ ఎంపీటీసీలు, జహీరాబాద్ జహంగీర్, మాణిక్యం, తెలియజేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ అనురాధ, మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, గ్రామ యువకులు వేమన్న, బ్యాగరీ ప్రభు, గ్రామా కార్యదర్శి బాలకిషన్, పెద్దలు అనంత రెడ్డి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాల యందు గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# చౌడాపూర్ మండల కేంద్రంలో దూసుకుపోతున్న ఎమ్మార్పీఎస్ కమిటీలు



## ఎమ్మార్పీఎస్ చౌడాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు దాసు, ఉపాధ్యక్షులు పరిగి రాములు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 26 :** వికారాబాద్ జిల్లా చౌడా పూర్ మండల కేంద్రంలోని గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షులుగా దాసు, ఉపాధ్యక్షులు పరిగి రాములు, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, సంయుక్త కార్యదర్శి జంగయ్య, ప్రభు, కార్యదర్శి రామకృష్ణ, చందు, చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్ మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగులయ్య ఆధ్వర్యంలో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు, వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు చెన్నయ్య, ఉపాధ్యక్షులు చెన్నయ్య, శ్రీను, వెంకటేష్, గ్రామ కమిటీ సలహాదారులు .శ్రీను, ఆంజనేయులు, నర్సింలు ,శ్రీకాంత్, కృష్ణయ్య, ఉపాధ్యక్షులు భరత్ కుమార్, నర్సింలు, రమేష్, కుమార్, ఆనంద్, సోషల్ మీడియా. చందు, ప్రేమ్ కుమార్, రమేష్, కొత్తపల్లిజోగు శీను, పెంటల నర్సింలు చౌడపూర్ మండల అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి కుమార్, వీరాపూర్ మహేష్ మరియు కమిటీ సభ్యులు. ఎమ్మార్పీఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# లెక్టర్ చేతులమీదుగా బెస్ట్ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డు, బెస్ట్ ఆశా వర్కర్ అవార్డు అందుకోవడం అభినందనీయం

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 26 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ అశ్విని నాయక్, ఆశ వర్కర్ నరసింగమ్మ 76.వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర చేతుల మీదగా బెస్ట్ ఫీల్డ్ అసిస్టెంట్, బెస్ట్ ఆశా వర్కర్ గా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామ ప్రజలు ఒకే గ్రామానికి రెండు అవార్డులు రావడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలియజేశారు.

# సి ఆర్ ఫౌండేషన్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన సూరవరం సుధాకర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** భారత 76వ గణతంత్ర దినోత్సవం హైదరాబాద్ కొండాపూర్ లోని చంద్ర రాజేశ్వర రావు ఫౌండేషన్ లో ఘనంగా నిర్వహించబ డింది. సిఆర్ ఫౌండేషన్ సలహాదారు, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – సనాతన వర్సెస్ ఆధునికత – ఇది మతానికి సంబంధించిన అంశం కాదు, సమాజంలో మార్పులు కావాలి అని అన్నారు. కుల వివక్షత, వర్ణ వివక్షత లేని సమాజం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఏకమవ్వాలని అన్నారు. దేశంలో నిరుద్యోగం దారిద్రం పెరిగిపోతున్నాయి. మతం పేరుతో ప్రజల మధ్య ఘర్షణలను సృష్టిస్తున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా తూట్లు పరుస్తున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆవరణలో సీఆర్ కళాక్షేత్రం స్థాపనకు, వృద్ధాశ్రమంలో వసతుల అభివృద్ధికి కృషిచేసిన మల్లంపాటి వెంకటేశ్వరరావును, వృద్ధాశ్రమంలో నివసిస్తూ సుడోకో పుస్తకాన్ని రచించి, వేదిక్ మాథ్స్ తదితర అంశాలపై విరివిగా యూట్యూబ్ లో విద్యాభివృద్ధికి కృషిచేసి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తదితర రికార్డ్స్ సాధించిన డాక్టర్ ఏవి రావుని ఘనంగా సన్మానించడం జరిగింది. సిఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి, కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోశ్యభట్ల కల్పన, ఏఐటియుసి మాజీ జాతీయ కార్యదర్శి బి వి విజయలక్ష్మి, సీఆర్ ఫౌండేషన్ జనరల్ బాడీ సభ్యులు పల్లా విజయ, మహిళా సంక్షేమ కేంద్రం సభ్యులు ఆరుట్ల మమత, వి లలిత, హోమ్ కమిటీ సభ్యులు రాజేంద్ర రావు, డాక్టర్ గోపీచంద్, తమ్మారెడ్డి తాన్య తదితరులు, ఆశ్రమ వాసులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ లో జాతీయ జెండాను ఎగరవేసిన కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, బాలకృష్ణ, సురేష్, శేఖర్, మహేష్, నారాయణ, మహమూద్ భాయ్, అమీద్ భాయ్, నర్సింహారాజు, రాగం జంగయ్య యాదవ్ ,అంజమ్మ, శంకరి రాజు ముదిరాజ్ , నాగపూరి అశోక్ యాదవ్, నారాయణ, రమేష్ గౌడ్, ఎండీఅలీముద్దీన్, రమేష్, తాహెర్, మక్బూల్, బాలమణి, సుగుణ, మహేష్, నర్సింహా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో విజయం సాధించగల నాయకులను తీర్చిదిద్దడమే లక్ష్యం

- వైట్ నోయిస్ అకాడమీ సీఈవో వినాయక్
- ఘనంగా వైట్ నోయిస్ పదో వార్షికోత్సవం
- మార్చి 27న జూనియర్ కార్పొరేట్ ఎంట్రప్రెన్యూర్షిప్ ప్రోగ్రామ్ ప్రవేశ పరీక్ష



**శేరిలింగంపల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో విజయం సాధించగల నాయకులను తీర్చిదిద్దడమే లక్ష్యమని వైట్ నోయిస్ అకాడమీ సీఈవో వినాయక్ తెలిపారు. సంస్థ పదో వార్షికోత్సవాన్ని నానక్ రామ్ గూడలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యకు సమగ్ర దృక్పథాన్ని అందించే ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. గత దశాబ్దంలో ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులను సృజనాత్మకత, సాంకేతికత, ఆచరణాత్మక అనుభవాలతో భవిష్యత్తు కోసం సిద్ధం చేశామన్నారు. సంప్రదాయ విద్య, భవిష్యత్తు నైపుణ్యాల మధ్య ఖాళీని భర్తీ చేసేందుకు ఈ అకాడమీని స్థాపించామని చెప్పారు. భారత్‌లో మొదటిసారి టీన్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ ప్రారంభించామన్నారు. దీంతో విద్యార్థులను వాస్తవ ఐటీ వాతావరణంలో నిమగ్నం చేస్తూ.. కార్యాలయ వర్క్‌స్టేషన్లు, కార్పొరేట్ వర్క్, ప్రాజెక్ట్ అనుభవాలను అందిస్తున్నామని చెప్పారు. ఇది ఆఫ్లైన్, ఆన్‌లైన్ లెర్నింగ్‌ను కలిపే ప్రత్యేక ఆవిష్కరణ అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పాఠశాలల్లోకి ప్రవేశించామన్నారు. ఈ పాఠశాలల్లో పిల్లలు సంగీతం, కళలు, సైన్సు ద్వారా వివిధ నైపుణ్యాలు నేర్చుకుంటున్నారని తెలిపారు. ఆఫ్టర్ స్కూల్ ప్రాజెక్ట్స్ అందిస్తున్నామని చెప్పారు. వీటిలో పిల్లలు గణిత శాస్త్రం, సైన్సు కాన్సెప్ట్‌లను సంగీతం, సైన్సు, రోబోటిక్స్ ద్వారా నేర్చుకుంటారన్నారు. ఆ కాన్సెప్ట్‌లు పూర్తయ్యిన తర్వాత పిల్లలు రియల్ వరల్డ్ ప్రాజెక్ట్స్ చేయడం ప్రారంభిస్తారన్నారు. గూగుల్, ఎన్వీఐడీఐ వంటి కంపెనీల నుంచి మెంటర్లను అందించటం ద్వారా వారు ప్రొపెల్, డాక్యుమెంటేషన్ తయారు చేసుకుంటారని తెలిపారు. విదేశాలకు వెళ్లిన తర్వాత తమ ఐడెంటిటీని సృష్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇక్కడే ప్రసిద్ధి పొందుతారన్నారు. తర్వాత విదేశాలకు వెళ్తారన్నారు. ప్రస్తుతం మా వద్ద వంద మంది విద్యార్థులు ఉన్నారన్నారు. మాకు డెసిలియన్ డివైసెస్ అనే ఐటీ కంపెనీ మద్దతు ఉందన్నారు. మా లక్ష్యం తక్కువ సంఖ్యలో విద్యార్థులపై దృష్టి పెట్టడం అన్నారు. తద్వారా వ్యక్తిగత శ్రద్ధ అందించవచ్చన్నారు. మా విద్యార్థుల ప్రదర్శనను భవిష్యత్తు విజయానికి ఆకట్టుకునే ప్రొఫైల్‌లు, వ్యక్తిగత బ్రాండ్ ఏర్పరచుకుంటారని తెలిపారు. అభ్యాసాన్ని మెరుగుపరచడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ సాధనాలను ఉపయోగిస్తున్నామని తెలిపారు. సృజనాత్మకత రంగంలో వైట్ నాయిస్ అకాడమీ ఆశావహ సంగీతకారులను లండన్ ఆర్ఎస్ఎల్ వంటి ప్రతిష్టాత్మక సర్టిఫికేషన్లు పొందేందుకు ప్రోత్సహించిందని తెలిపారు. యూట్యూబ్‌లో పది లక్షల సబ్స్క్రైబర్లతో ఎదుగుతున్న తమ ఛానల్ ద్వారా వారి ప్రదర్శనలకు గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా వైట్ నోయిస్ అకాడమీ కరికులమ్ డైరెక్టర్ డాక్టర్ శ్రుతి ఆర్య మాట్లాడుతూ గ్లోబల్ అవకాశాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్రాజెక్టులు, క్యారెక్టర్ బిల్డింగ్ ద్వారా భవిష్యత్తు నాయకులను తయారు చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఒక దశాబ్దం విజయాలను జయప్రదంగా జరుపుకుంటున్నామని తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్







**సంగారెడ్డి , జనవరి 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఉత్తమ సేవలుఉద్యోగులకు, సీఎంకు క్రీడ పోటీలలో పథకాలు సాధించిన క్రీడాకారులకు, ప్రశంసా పత్రాలు అందించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి భవాని చంద్ర, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ రూపేష్, ,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి, డిఆర్ఓ పద్మజారాణి , అదనపు ఎస్పి సంజీవరావు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. పోలీస్ శాఖ, వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, , డెయిరీ, పశువైద్య, , మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలు లోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వివిధ శాఖలు ప్రదర్శించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఇందిరమ్మ ఇళ్లు నమూనాతో కూడిన హౌసింగ్ శకటం ప్రజలను ఆకట్టుకుంది ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. ప్రభుత్వ పాఠశాలల బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమర యోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**సుల్తానాబాద్ జనవరి 26(ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు అధికారులు ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు కోర్టు కార్యాలయంలో సివిల్ జడ్జి దుర్గం గణేష్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వ్యవసాయ అధికారి నారా మనోహర్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ శ్రావణ్ కుమార్ మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో ఆకుల వెంకటేష్ మున్సిపల్ కూడలి వద్ద చైర్ పర్సన్ గాజుల లక్ష్మీరాజమలు సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ చిన్నకల్వల సింగిల్ విండో కార్యాలయంలో తానిపర్తి మోహన్ రావు గర్రెపల్లి సింగిల్ విండో కార్యాలయంలో జూపల్లి సందీప్ రావు కనుకుల సింగిల్ విండో కార్యాలయంలో కోట వీణ రాంరెడ్డి సుద్దల సింగిల్ విండో కార్యాలయంలో గడ్డం మైపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మెన్ పాల ప్రకాష్ రావు మాజీ ఎంపీపీ బాలాజీ రావు ఎక్సైజ్ సీఐ గురునాథ్ ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య ఏపీఎం శ్రీనివాస్ మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ డిప్యూటీ తాసిల్దార్ సబ్ రిజిస్టర్ సింగిల్ విండో సీఈవోలు రమేష్ సతీష్ శంకర్ సంతోష్ నాభిఉద్దీన్ డైరెక్టర్లు రైతులు అధికారులు పలువురు పాల్గొన్నారు

# లారీ, వ్యాన్స్ యజమానులకు, డ్రైవర్లు కు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన


**సుల్తానాబాద్ జనవరి 26(ప్రజా జ్యోతి) :** పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు భద్రత మాసోత్సవాల సందర్బంగా ఆదివారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ లారీ, వ్యాన్ యజమానులకు,డ్రైవర్ల కు ట్రాఫిక్ నియమ నిబంధనల పై యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో అవగాహనా సదస్సు నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇన్స్పెక్టర్ అనిల్ మాట్లాడుతూ... యజమానులకు,డ్రైవర్ల కు పలు సూచనలు చేశారు.భారీ వాహనాలు లారీల, వ్యాన్ ల వలన ప్రమాదం జరిగితే భారీ స్థాయిలో నష్టం జరిగే అవకాశం ఉంటుంది కావున లారీ డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని సూచించారు.అధిక లోడ్ తో వాహనాలు నడపకూడదని తెలిపారు.మద్యం సేవించి, మొబైల్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు అతి వేగంగా నడపడం వలన వాహనాన్ని అదుపు చేసే అవకాశం తక్కువగా ఉంటుంది. ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది కావున అతి వేగంగా నడపరాదని తెలిపారు.లారీ, వ్యాన్ లకు వెనుక, ముందు, పక్కలకు రేడియం స్టికర్స్ అంటిచుకోవలని,వాటిని తరచుగా శుభ్రపరచుకోవలని సూచించారు.వాహనాలను రహదారుల పక్కన నిలపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి కావున రహదారుల పక్కన ఎట్టి పరిస్థితుల్లోనూ నిలుపకూడదని




తెలిపారు.డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారికి మాత్రమే వాహనాలను ఇవ్వాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు లేని వారికి వాహనం ఇచ్చినట్లయితే యజమాని పై కేసు నమోదు అవుతుందన్నారు.వాహన ఫిట్నెస్ మరియు సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సరియైన సమయానికి క్రమబద్ధీకరించుకోవలని సూచించారు. జిల్లా రవాణ అధికారి రంగారావు మాట్లాడుతూ.... ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా వాహనం నడపకూడదని తెలిపారు. ఫిట్ నెస్ లేకుండా వాహనాలు నడిపినట్లయితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం వి ఐ మసూద్, ఏ ఎన్ వి ఐ మధు తో పాటుగా సుమారు 200 మంది లారీ, వ్యాన్ ల యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ,ప్రజల స్వేచ్ఛ,సమానత్వం,హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.





**జాతీయ జెండా ఎగురవేసిన మోటార్ వైన్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్,కరీంనగర్ ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దొంత రవీందర్...**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 26, (ప్రజాజ్యోతి):** భారతదేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలందరూ స్వేచ్ఛ,సమానత్వం,పౌర హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉందని,తెలంగాణ యునైటెడ్ మోటార్ వైన్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్, కరీంనగర్ ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దొంత రవీందర్ తో పాటు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పామరాజు రామారావు కోరారు.76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కమాన్ చౌరస్తాలోని రవి ఎలక్ట్రికల్స్ వద్ద ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని తెలంగాణ యునైటెడ్ మోటార్ వైన్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్, కరీంనగర్ ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు.దొంత రవీందర్ జాతీయ పతాకన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా దొంత రవీందర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనేక దేశాలు తిరిగి ఆయా దేశాల్లోని పరిస్థితులన్నింటిని అధ్యయనం చేసి రాజ్యాంగ రూపకల్పన చేశాడని, రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ గా ఎంతో కష్టపడి దేశంలోని అన్ని వర్గాల,కులాల,మతాల, ప్రాంతాల పరిస్థితులను అవగతం చేసుకొని, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం,లౌకిక వాదం, సార్వభౌమాధికారం,ఆదేశిక సూత్రాలు,ప్రాథమిక హక్కులు కల్పించాలనే గొప్ప సంకల్పంతో ప్రపంచంలో ఏ దేశంలో లేనటువంటి రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన గొప్ప మహానీయుడు అంబేద్కర్ అని, 1950 జనవరి 26వ తేదీన దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిందని,అప్పటి నుండి 76 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులు భారత రాజ్యాంగానికి లోబడి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.కొన్ని అతిత శక్తులు భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర పన్నుతున్నట్లు ఉందని, హిందూ రాజ్యాంగా మార్చే ఆలోచనతో పరిపాలన కొనసాగిస్తూ, కులాల మధ్య, మతాల మధ్య వైశమ్యాలు సృష్టించే విధంగా ఉందని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులందరికీ ఉందని అందుకోసం ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని దొంత రవీందర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిప్పర్తి రత్నాకర్, ఉపాధ్యక్షులు,సహాయ కార్యదర్శిలు,బాడీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ,జనవరి 26 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం చిట్యాలపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంజూరు పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని సంక్షేమ పథకాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనిలో భాగంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మండలంలోని చిట్యాలపల్లిలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంజూరు పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న నాలుగేళ్లతో పాటు, మరో ఐదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారం చేస్తూ గ్రామాల్లో కొంతమంది ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, వారు మాత్రం పదేళ్లు అధికారంలో ఉండి



ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అలాగే ఒక్క ఇళ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. అబద్ధపు ప్రచారం చేసే వారిని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి పెద్ద కొడుకునై సంక్షేమ పథకాలు వారి గడపలకు చేరవేర్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లాస్థాయి అధికారులతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కొడిమ్యాల,జనవరి 26,(ప్రజాజ్యోతి):**మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,విద్యా సంస్థలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్,పోలీస్ స్టేషన్ లో ఎస్సై సందీప్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ జ్యోతి,వివిధ గ్రామాల్లో సెక్రటరీలు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# సీఐని సత్కరించిన ఎన్.ఎస్.యు.ఐ భరత్ రాజ్.




**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 26, ప్రజా జ్యోతి:** మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి కి కేంద్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం 2025 సందర్భంగా ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక అయిన సందర్భంగా సత్కరించిన ఎన్.ఎస్.యు.ఐ పట్టణ విభాగ నాయకులు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ నిరంజన్ రెడ్డి మరింత ఉన్నత పథకాలు సాధించాలని, ఆశిస్తూ మంచి మంచి సేవలు ఇంకా సమాజానికి అందించాలని కోరినారుఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ కోరుట్ల నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భారత్ రాజ్ , కోరే రాజ్ కుమార్, సమీర్,శ్రీలాక్ తదితరులు పాల్గొన్నారు.

# జెండాను ఎగురవేసిన వార్డు కౌన్సిలర్



**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి26, ప్రజా జ్యోతి:** పట్టణంలోని దుబ్బ వాడ ప్రాంతంలో76వ గణత ంత్ర దినోత్సవం సందర్భంగా స్నేహ సేన యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన జాతీయ జెండా పథకాన్ని ఆవిష్కరించిన 23 వ వార్డు కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెంెడ్డి జెండా ఎగరవేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ మార్కెట్క కమిటీ మాజీ డైరెక్టర్ లీడర్ అలీమ్, బి.ఆర్. ఎస్.వై నియోజవర్గ నాయకులు ఓజ్జల శ్రీనివాస్,యూత్ సభ్యులు శివ, చరణ్, గంగాధ ర్,గంగరాజు, అరుణ్,అనిల్, బాలకంఠం స్వరాజ,వార్డు సభ్యులు పుప్పాల రాజన్న, పుప్పాల గంగారెడ్డి, బచ్చు నర్సయ్య, మధు దానవీని శీను,నరసయ్య,మైనార్టీ నాయకులు షాదుల్లా, వార్డు సభ్యులు ఆల్ హుద యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 26, ప్రజా జ్యోతి:**గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కోరుట్ల నియోజకవర్గం ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు బర్ల సాయన్న, జేఏసీ సభ్యుల జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బౌద్ధ దమ్మ బిక్షులు బంతి సత్య బోధి తెలంగాణ, బుద్ధ రతన్ బీహార్ వారు పాల్గొన్నారు. ఎస్సీ ఎస్టీ జేఏసీ సంఘ సభ్యులు మేకల హన్మండ్లు,బాల్క శంకర్, బోడే లక్ష్మణ్, గోరుమంతుల సురేందర్ , సామెల్, శ్రీనివాస్, నాగరాజ్, చంద్రయ్య, ప్రదీప్, అరవింద్, ఆశాలు, నీలకంఠం, వినోద్, జెసి సభ్యులు పాల్గొన్నారు.

# అక్కినేని నాగార్జున క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్ టౌన్,జనవరి 26,(ప్రజాజ్యోతి):** సినీ హీరో అక్కినేని నాగార్జున క్యాలెండర్ ను ఆదివారం నాగార్జున వీర అభిమాని తుమ్ నారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు,ఈ సందర్భంగా తుమ్ నారాయణ మాట్లాడుతూ సెలవులు, పండగల వివరాలతో కూడిన హీరో అక్కినేని నాగార్జున క్యాలెండర్ ను రూపొందించి ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు,నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించి ఆనందాల సంవత్సరం కావాలని ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ కుర్ర తిరుపతి,సత్తన్న ,చిగురు వెంకటేష్,లక్ష్మణ్ (లక్కీ),మున్నా,మతిన్,అనిల్ మల్లికార్జున్,జక్కుల నవీన్,లచ్చన్న,శ్రీహరి అభిమానులు పాల్గొన్నారు,

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ రూరల్,జనవరి 26,(ప్రజాజ్యోతి):**76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం తీగలగుట్టపల్లిలోని తెలంగాణ భవన్ లో,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1950 జనవరి 26న దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు,దేశం, రాష్ట్రం ఉన్నతంగా ఎదగడంలో అందరం భాగస్వాములవుదామని పేర్కొన్నారు. కుల,మత, ప్రాంత,లింగ వర్ణ బేధాలు లేకుండా కలిసికట్టుగా ముందుకు సాగుతామని అన్నారు,ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, బోనాల శ్రీకాంత్, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, నాయకులు నవాజ్, నేతి రవివర్మ ,ఎమ్మెల్సీ అభ్యర్థి ముస్తాక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి భాధ్యత - గుండాల కృష్ణ

### యస్.బి.ఐ.టి.లో ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించినప్పటికీ మనకంటూ ఒక రాజ్యాంగాన్ని నిర్మించుకొని అమలు పరుచుకోవడానికి కొంత సమయాన్ని తీసుకొని ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రచించగలిగామని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు భాధ్యతలను గుర్తుచేస్తుందని తదనుగుణంగా ప్రతి పౌరుడు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూ తన భాధ్యతను గుర్తెరగాలని వారు సూచించారు. ఆదివారం స్థానిక కళాశాల ఆవరణలో 76వ గణతంత్ర వేడుకలను విద్యార్థులు, అధ్యాపకుల మధ్య ఘనంగా నిర్వహించారు.తెలంగాణా రాష్ట్ర సాధనలో ప్రజలు పోరాటంతో పాటు రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగానే ఏర్పడిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. సాధించిన రాజ్యాంగాన్ని అమలు పరచడంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.భవిష్యత్తు తరాలు చదువులతో పాటు రాజ్యాంగం పై అవగాహన కలిగిఉండాలని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్నప్పటికి భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడటానికి రాజ్యాంగమే కీలకమని. ప్రతి పథకం గ్రామ స్థాయి వరకు అమలు పరచటానికి నిర్దిష్ట వ్యవస్తను రాజ్యాంగం కల్పించిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.




# అభివృద్దే ప్రధాన ధ్యేయం ఎంఎల్ఏ మట్టా.





### 35 లక్షలతో బీటి రోడ్డు శంకుస్థాపన.
### అంగన్వాడీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.

**సత్తుపల్లి జనవరి26 ప్రజా జ్యోతి.:** అభివృద్దే ప్రధాన ధ్యేయమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పదవ వార్డు జలగం నగర్ లో రూ.. 35 లక్షల రూపాయలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 4.25 లక్షల రూపాయలతో నూతన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దుతానని, మట్టి రోడ్లను సైతం బీటీ,సీసీలుగా మార్చడమే తమ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా ఉంటుందని అన్నారు. అదే వార్డులో అంగన్వాడి చిన్నారులు ఇబ్బంది పడుతుంటే,నూతన భవనాన్ని ఏర్పాటు చేసి చిన్నారుల కోసం ప్రారంభించామని అన్నారు. అదేవిధంగా రెవిన్యూ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతుండగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, నిరుపేదల సైతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు బట్టి విక్రమార్కులు మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పంపిణీ ప్రక్రియ శరవేగంగా జరుగుతుందన్న ముందు ముందు కూడా నిరుపేదలంతా అభివృద్ధిలో నిలిచేలా సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్ గౌడ్, తాసిల్దార్ యోగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు శివవేణు, గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కమల్ పాషా, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,రఫీ,వంగరీ రాకేష్, రఫీ, కొప్పుల నరేందర్ రెడ్డి, వినుకొండ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మహిళాయూత్,యన్ ఎస్ యు ఐ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు

# 8వ డివిజన్, వై యస్ ఆర్ నగర్ లో రెపరెపలాడిన మువ్వవేన్నెల జెండా



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** వైయస్సార్ నగర్ 8 వ డివిజన్ లో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు ముఖ్యఅతిథిగా ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ లకావత సైదులు జండాను ఎగరవేశారు. డివిజన్ మహిళా నాయకురాలు కొత్తపల్లి పుష్ప కొబ్బరికాయని కొట్టారు. తదానంతరం .అందరూ కలిసి జాతీయగీతం ఆలాపన చేశారు. డివిజన్లోని పిల్లలకు పెద్దలకు అక్కడ వచ్చిన అందరకి బిస్కెట్లు, చాక్లెట్లు, స్వీట్లు పంచిపెట్టడం జరిగింది.. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ తహసిల్దారుగా కోట రవికుమార్



**ఇల్లెందు, జనవరి 26, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉత్తమ తహసిల్దార్ గా ఇల్లెందు తహసిల్దార్ కోట రవికుమార్ అవార్డు అందుకున్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇల్లెందు తహసిల్దార్ కు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అవార్డు అందజేశారు. ఉత్తమ తహసిల్దార్ గా అవార్డు అందుకున్న కోట రవికుమార్ ను అధికారులు, నాయకులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ జేఏసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవిలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





### -వాడవాడలో రెపరెపలాడిన జాతీయ జెండా

**ఇల్లెందు, జనవరి 26, ప్రజాజ్యోతి:** ఇల్లెందు పట్టణం, మండలంలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, వైస్ చైర్మన్ జానీ పాషా, పట్టణ అధ్యక్షుడు డానియల్, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూయ, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మండల రాము తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా ఇల్లందు డిఎస్పి కార్యాలయంలో డీఎస్పీ ఎన్. చంద్రభాను, పోలీస్ స్టేషన్ లో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ధన్ సింగ్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్, ఇల్లందు కోర్టులో జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, సబ్ జైల్ లో సూపరిండెంట్ చంద్రశేఖర్ రావు, జీసిసి కార్యాలయంలో మేనేజర్ నరసింహారావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోట రవికుమార్, ప్రెస్ క్లబ్ లో 99టీవీ రిపోర్టర్ తాడూరి శేఖర్ జెండాలను ఆవిష్కరించారు.

**రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ....** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రాజకీయ పార్టీలు, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దిండిగాల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.




# ఘనంగా గణతంత్ర వేడుకలు...






### ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాక ఆవిష్కరణ. ..

**దమ్మపేట, జనవరి26(ప్రజాజ్యోతి)** బీభారతదేశ 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం దమ్మపేట మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ క్రమంలో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి,తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ వాణి,మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ వాసం రాణీ శ్రీనివాస్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం,వైఎస్సార్ విగ్రహాల వద్ద, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, పలు బ్యాంక్ ల వద్ద ఆయా కార్యాలయాల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,గణతంత్ర వేడుకలను నిర్వహించారు.

# కన్నుల పండుగ గణతంత్ర దినోత్సవ వేడుకలు






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో నిర్వహించిన వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ కృష్ణ సుమంత్ దోగిపర్తి, ఫిజిషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ స్తంభద్రి హాస్పిటల్స్, పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్యఅతిథి విశిష్ట అతిధుల చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ముఖ్య అతిథి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థిని విద్యార్థులు తమ తమ రంగాలలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మరియు గణతంత్ర దినోత్సవ వేడుకల వేదిక మీదుగా విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి ఇతర పౌరులుగా ఎదిగి దేశ రక్షణలో పాలు పంచుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ త్రివేణి విద్యాసంస్థలు విద్యార్థుల దేశభక్తి గీతా ఎదుగుదలకు ఎల్లప్పుడూ కంకణ ధారణ చేసి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తాయని వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 76 సంవత్సరాల గణతంత్ర భారతదేశం ఎన్నో మైలురాళ్లను చేరుకొని అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అలాగే భారతదేశం ప్రపంచంలోనే అగరగామి ఆర్థిక సామాజిక రక్షణ వ్యవస్థలుగా రూపొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు విద్యార్థులు గానం చేసిన పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. పాఠశాలలోని ఎన్సిసి విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్ షో విద్యార్థుల టీం వర్క్ క్రమశిక్షణ లను ప్రతిబింబించే విధంగా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారీ జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

### జాతీయ నాయకుల వేషధారణలతో అలరించిన చిన్నపిల్లలు

టేకులపల్లి, జనవరి 26,ప్రజాజ్యోతి : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి,మండలంలోని గ్రావిటీ ప్రీమియం స్కూల్ బాల బాలికలు ఆదివారం 100 అడుగుల భారీ జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ నాయకుల వేషధారణతో పలువురు విద్యార్థులు ముందు నడుస్తుండగా పాఠశాల ప్రాంగణం నుండి టేకులపల్లి బస్టాండ్ సెంటర్,బోడు రోడు సెంటర్ వరకు ర్యాలి కొనసాగించారు. గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశం గణతంత్ర దేశంగా మారిన గొప్ప రోజు ఈ రోజును మనమందరం ఎంతో ఘనంగా ఎంతో గర్వంగా వేడుకలను జరుపుకునే విధంగా మన భారతదేశ పౌరులు కృషి చేయాలి. మనదేశంలో ప్రతి ఒక్కరికీ గణతంత్ర దినోత్సవ అంటే ఏకత్వంలో భిన్నత్వం అనేది మన దేశం యొక్క ప్రత్యేకాగా స్ఫూర్తిని భావితరాలకు చాటి చెబుతూ, అదే స్ఫూర్తితో గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించుకుందాం అని వారు తెలిపారు. భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మన దేశం గణతంత్ర దేశంగా మారిన ఈ ప్రత్యేకమైన రోజున స్వాతంత్ర్యం కోసం కష్టపడి పని చేసినా సమరయోధులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లోనే నడవాలని విద్యార్థులను కోరుకుం టు న్నారు. మన దేశం మరింత అభివృద్ధి చెందాలని ఈ పవిత్రమైన రోజున మనస్ఫూర్తిగా కోరుకుందాం. జై హింద్ మన రాజ్యాంగం మనకు ఇచ్చిన స్వేచ్ఛను గౌరవించి, మన దేశాన్ని మరింత గొప్పగా చాటి చెప్పుకుందాం ,ప్రపంచ పటం మీద మన దేశాన్ని తలవంచని ధీరత్వంతో కలిగిన దేశంగా నిలబెడదాం అని వారు అన్నారు.





# జాతీయ జెండాను ఆవిష్కరించని ఆర్సిఓ

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్న శుభ సందర్భంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీసీ గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించకుండా జాతీయ జెండాను, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఘోరంగా అవమానించారు. దీంతో జిల్లా ప్రజలు, సంఘసంస్కర్తలు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ ప్రాంతంలో ఓ భవనం లో మూడు ప్రభుత్వ సంస్థ కార్యాలయాలు ఉన్నాయి. అందులో జిల్లా గనులు, భూగర్భ శాఖ, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ, బిసి గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయం ఉన్నాయి. భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గనులు, భూగర్భ శాఖ కార్యాలయం, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కానీ ఒక్క బీసీ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయం లో మాత్రం వేడుకలను నిర్వహించలేదు. జాతీయ జెండాను ఆవిష్కరించలేదు. మహనీయులకు నివాళులర్పించలేదు. జాతీయ జెండాను ఆవిష్కరించకపోవడం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కనీసం నివాళు లు అర్పించకపోవడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. గణతంత్ర దినోత్సవం నాడు దేశవ్యాప్తంగా జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న తరుణంలో బీసీ గురుకులాల కోఆర్డినేటర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించాలన్న కనీస అవగాహన ఆ శాఖ జిల్లా అధికారి (ఆర్సిఓ)కి లేకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అంటూ సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. జిల్లా స్థాయి అధికారి అయి ఉండి ఇంత నిర్లక్ష్యం చేస్తారా అంటూ జిల్లా ప్రజలు, సంఘసంస్కర్తలు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికి జాతీయ జెండాను, మహనీయులను అవమానపరచడమేనని ఆర్సిఓను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జాతీయ జెండాను గౌరవించడం తెలియని ఇలాంటి వారికి ఆర్సిఓ బాధ్యతలు ఇవ్వడం అవసరమా అంటూ ప్రశ్నిస్తున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను విధి గా నిర్వహించాలన్న ప్రభుత్వ నిబంధనలను ఆర్సిఓ తుంగలో తొక్కిరని వారు మండిపడుతున్నారు. జాతీయ జెండాను, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన ఆర్సిఓ పై జిల్లా యంత్రాంగం చట్ట పరమైన, శాఖ పరమైన (సి సి ఏ ) చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు, సంఘసంస్కర్తలు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు, డిమాండ్ చేస్తున్నారు.




**కొసమెరుపు...**

గతంలో హైదరాబాదులోని ఓ ప్రాంతంలో ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వర్తించిన ఈ అధికారిని కార్యాలయ నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా అక్కడ ఉన్న సిబ్బందిని కూడా ఇబ్బందులకు గురి చేసి పలుమార్లు ఉన్నత స్థాయి అధికారులతో హెచ్చరికలు పొందింది. ఈ అధికారినిపై బదిలీ వేటు పడింది. అయినా కూడా మార్పు రాలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అధికారికి ఆర్సిఓ గా ఎఫ్ఎసి అదనపు బాధ్యతలను అప్పగించడం ఇటు సిసిఏ నిబంధనలకు, అటు చట్టపరంగా విరుద్ధం. ఇకనైనా ఉన్నతాధికారులు ఈ అధికారినిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూద్దాం.

**మేడం ఈరోజు కార్యాలయనికి రాలేదు..**

ఆర్సిఓ కార్యాలయానికి వెళ్లగా అక్కడే ఉన్న ఓ వ్యక్తి మేడం ఇక్కడికి ఈరోజు రాలేదని సమాధానం ఇవ్వడం గమనార్హం.

**అందుబాటులోకి రాని ఆర్సిఓ..**

విషయంపై వివరణ కోరడానికి ఆర్సిఓ స్వప్నను ఉదయం సంప్రదించగా నేను కలెక్టర్ ఆఫీస్ లో ఉన్నాను. మళ్లీ ఫోన్ చేస్తానని కట్ చేశారు. తిరిగి సాయంత్రం ఎన్ని సార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు.

## రోబోటిక్ శునకాలు.. హృదయం గెలిచెనే

కోల్‌కతా, జనవరి 26: కోల్‌కతాలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో సైనిక దళానికి చెందిన రోబోటిక్ శునకాలు 'మ్యూల్' (మల్టీ యుటిలిటీ లెగ్గీ ఎక్విప్‌మెంట్) క్రమశిక్షణతో కవాతు చేసి అందరి హృదయాలను గెలుచుకున్నాయి. 'సంజయ్' అని నామకరణం చేసిన ఈ రోబో శునకాలు మెట్లు, కొండలు ఎక్కడం, అడ్డంకులను దాటుకుని వెళ్లడం సహా అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేయగలవు. పెరీమీటర్ సెక్యూరిటీ, ఆస్తుల రక్షణ, పేలుడు పదార్థాలను గుర్తించడం, నిర్వీర్యం చేయడం, నిఘా లాంటి కార్యకలాపాలను నిర్వహించగలదని సైన్యం వెల్లడించింది. మైనస్ 40 నుంచి 55 సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రతలుండే అత్యంత ప్రతికూల ప్రాంతాల్లో సైతం పని చేయగలిగే ఈ రోబో శునకాలు 15 కిలోల బరువును సైతం మోసుకెళ్లగలదని, భారత సైనిక దళానికి చెందిన వివిధ యూనిట్లలో ఇప్పటివరకు దాదాపు 100 రోబో శు నకాలను మోహరించామని అధికారులు తెలిపారు.

## దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ చేసిందేమీ లేదు

**బీజేపీ అన్ని రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కింది**

**ఇండియాకు స్వాంతంత్ర్యం తెచ్చింది, దేశ ఐక్యత కోసం పోరాటం సాగించింది కాంగ్రెస్ పార్టీయే**

**కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే**

**బెంగళూరు:** దేశ స్వాతంత్ర్యం కోసం కానీ, ఆర్థిక, సామాజిక వృద్ధి కోసం కానీ బీజేపీ చేసిందేమీ లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బీజేపీ అన్ని రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కిందని విమర్శించారు. రిపబ్లిక్ డే సందర్భంగా కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయంలో త్రివర్ణ పతాకావిష్కరణ అనంతరం కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ, ఇండియాకు స్వాంతంత్ర్యం తెచ్చింది, దేశ ఐక్యత కోసం పోరాటం సాగించింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. "ఇటీవల పలువురు నేతలు ముఖ్యంగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాజ్యాంగాన్ని అవమానించిన తీరు బాధాకరం. భారత రాజ్యాంగ నిర్మాతపై దిగజారుడు వ్యాఖ్యలు చేశారు. అప్పుడు నేను పార్లమెంటులోనే ఉన్నాను. మీరు అంబేద్కర్ నామజపం చేస్తున్నారు..భగవంతుడి జపం చేస్తే స్వర్గంలో చోటైనా దక్కుతుందని అమిత్‌షా మాట్లాడారు. వీళ్లు దేశ స్వాంతత్రానికి గానీ, ఆర్థిక, సామాజిక వృద్ధి కోసం చేసిందేమీ లేదు" అని ఖర్గే అన్నారు. రిపబ్లిక్ డే ప్రాధాన్యతను ఖర్గే వివరిస్తూ, రాజ్యంగానికి దేశప్రజలంతా కట్టుబడి ఉంటాలని, కానీ కొన్ని కారణాల వల్ల రాజ్యాంగ విలువలన్నింటినీ బీజేపీ సారథ్యంలోని కేంద్రం తుంగలోకి తొక్కిందని అన్నారు. పౌరుల హక్కులు, ముఖ్యంగా మహిళలకు రాజ్యాంగ ప్రసాదించిన స్వేచ్ఛను దిగజార్చారని విమర్శించారు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను మారుస్తామని ప్రధాని మోదీ చెబుతున్నప్పటికీ 5వ స్థానం నుంచి కదలడం లేదని అన్నారు. యూపీఏ హయాంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న దేశాన్ని ఐదో స్థానానికి నెట్టేశారని విమర్శించారు. బడా వ్యాపారులు, శక్తివంతులకు గరిష్ట ప్రయోజనాలు

# 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం!

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో మైలు రాయికి చేరుకునేందుకు సిద్ధమైంది. జనవరి 29న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి వందో ప్రయోగం చేపట్టనున్నది. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది. ఈ రాకెట్ ద్వారా ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని భారత్ స్పేస్‌లోకి పంపనున్నది. అయితే, జీఎస్ఎల్వీ-15 రాకెట్‌తో ఎన్‌వీఎస్ ఉపగ్రహం అనుసంధాన ప్రక్రియ పూర్తయ్యిందని ఇస్రో ఆదివారం పేర్కొంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొంది. ప్రయోగం సందర్భంగా కౌంట్‌డౌన్‌లో మూడురోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని ఇస్రో పేర్కొంది. జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని భూస్థిర లక్ష్యలో ప్రేవశపెడుతుందని పేర్కొంది. షార్‌లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగం చేపట్టనున్నట్లు తెలిపింది. ఈ ఉపగ్రహం సెకండ్ జెనరేషన్ శాటిలైట్ కాగా.. ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని 29 మే 2023న ఇస్రో నింగిలోకి పంపింది. ఇది ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం ఎన్‌వీఎస్ సిరీస్‌లో రెండో ఉపగ్రహం. ఎల్1, ఎల్5, ఎస్ బ్యాండ్‌లలో నావిగేషన్ పేలోడ్లను.. అలాగే తొలితరం ఉపగ్రహం ఎన్‌వీఎస్-01లో ఉన్నట్లుగానే సీబ్యాండ్‌లో రేజింగ్ పేలోడ్స్ ఉంటాయి. నావిక్ అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. భారత భూభాగం నుంచి దాదాపు 1500 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్న ప్రాంతాల్లో వినియోగదారులకు ఖచ్చితమైన స్థానం, వేగం, సమయం సేవలను అందించడం దీని ఉద్దేశం. కొత్త శాటిలైట్‌తో దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్ మరింత విస్తృతం కానున్నది. ఈ ఉపగ్రహాన్ని బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో రూపొందించగా.. ఇతర శాటిలైట్ సెంటర్లు సహకారం అందించాయి. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్ జీఎస్ఎల్వీ సిరీస్‌లో 17వది కావడం విశేషం. దేశీయ క్రయోజెనిక్ స్టేజ్ కలిగిన 11వ రాకెట్. ఈ ప్రయోగం ద్వారా ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ఇస్రో ప్రవేశపెడుతుంది.




# ఘనంగా గణతంత్ర వేడుకలు

గణతంత్ర వేడుకల సందర్భంగా దిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం ఈసారి ప్రత్యేకత. వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడాది స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్ ఇతివృత్తంతో ఈసారి కవాతులో పాల్గొనే శకటాలకు రూపకల్పన చేశారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్తవ్య పథ్‌పై హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర శాఖలకు చెందిన 31 శకటాలను ప్రదర్శించారు.

**సైనిక అమరవీరులకు మోదీ నివాళి**

76వ రిపబ్లిక్ వేడుకలను పురస్కరించుకొని దిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ సైనిక అమరవీరులకు నివాళి అర్పించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధదళాల అధిపతులతో కలిసి ఇండియా గేట్ సమీపంలోని జాతీయ యుద్ధస్మారకం వద్దకు చేరుకున్న ప్రధాని మోదీకి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్వాగతం పలికారు. అమరవీరుల స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించిన ప్రధాని మోదీ ఆ తర్వాత సైనికవందనం స్వీకరించారు. అమరులకు రెండునిమిషాలు మౌనం పాటించారు. సందర్శకుల పుస్తకంలో సంతకం చేసిన అనంతరం ప్రధాని మోదీ కర్తవ్యపథ్‌కు చేరుకున్నారు.

**మహానుభావులకు శిరస్సు వంచి ప్రణామం**

అంతకుముందు దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మోదీ. మన ప్రయాణం ప్రజాస్వామ్య పద్ధతిలో, గౌరవంగా, ఐక్యంగా సాగేలా రాజ్యాంగాన్ని రచించిన మహానుభావులకు శిరస్సు వంచి ప్రణామం చేస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగ ఆశయాల పరిరక్షణకు, బలమైన, సుసంపన్న భారతావనిని నిర్మించే దిశగా జరుగుతున్న ప్రయత్నాలను ఈ వేడుక బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు.











Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967